నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | ఫిబ్రవరి 04, 2024 | www.navatelangana.com

అపెక్స్‌లు ఎడ్యుకేషన్ ఎగ్జిబిషన్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా దగ్గర ఉన్న అపెక్స్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు ఎడ్యుకేషన్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం, శనివారం జరిగిన ఈ ప్రదర్శనలో 245 మంది విద్యార్థులు 1048 రకాల సైన్స్ స్టాల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రేరేపించే రకంగా ప్రదర్శించారని పాఠశాల కరస్పాండెంట్ కె. శివ జ్యోతి తెలిపారు. మా పాఠశాలలో విద్యార్థుల మేధో శక్తిని పెంచే విధంగా అనేక ప్రదర్శనలు జరుగుతుంటాయని ఇలాంటి ప్రదర్శన ద్వారా విద్యార్థుల మేధోశక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు అని ఆమె తెలిపారు.

విద్యార్థినికి అభినందనలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం సోషల్ ఫోరం ఆధ్వర్యంలో సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ తెలిపారు. కోయిలకొండ మండలం ఇంజమూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని హెచ్ భీమేశ్వరి ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ తెలిపారు.ఆ విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి గ్రామ పెద్దలు అభినందించారు.

మల్ల బార్ లో ఘనంగా బ్రైడల్ జువెల్లరీ షో



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ లో గల గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్ లో నవవధువులను ఆకర్షించే విధంగా బ్రైడల్ జ్యువలరీ షో శనివారం ప్రారంభమయింది. ఈ సందర్భంగా బ్రాంచ్ స్టోర్ హెడ్ ఇన్చార్జి అఖిల్ నసీం మాట్లాడుతూ 3 వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఈ షో కొనసాగుతుందన్నారు. ఈ ప్రదర్శనలు ఎంపిక చేసిన ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలతో కలగూడిన నవ యువ దంపతులను ఆకర్షించే విధంగా ఆభరణాలను ఉంచుతున్నట్లు వారు తెలిపారు. మన ప్రాంతంలో పెళ్లిళ్ల రోజుల తరబడి కుటుంబ సభ్యులు, పెద్దలు, బంధువులతో జరుపుకుని పెద్ద పండుగ అని వారు అన్నారు. నవ వధువుకు ఇష్టమైన సరికొత్త డిజైన్ల రూపాలలో రూపొందించిన ఆభరణాలను అందుబాటులో ఉంచామన్నారు. ఉమ్మడి జిల్లాలోని మా వినియోగ దారులందరూ ఈ వారం రోజులపాటు ప్రదర్శనను తిలకించి నాణ్యమైన ఆభరణాలను మీ సొంతం చేసుకోవాలని వారు కోరారు. మల్లా బార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం ప్రపంచంలోని అతిపెద్ద షో రూమ్ గా నిలిచిన విషయం మీ అందరికీ తెలుసు అన్నారు.13 దేశాలలో 340 షోరూములు నిత్యం వినియోగదారులకు సేవలు అందిస్తున్నట్లు వారు గుర్తు చేశారు. వచ్చిన ఆదాయంలో ఐదు శాతం విద్య వైద్యం పేదల గృహం కల్పన కోసం సామాజిక సేవతో ఖర్చు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఇలాంటి అవకాశాన్ని వినియోగదారులందరూ ఉపయోగించుకోవాలని వారి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుల నియామకం

- నియామక పత్రాలను దుష్యంత్ రెడ్డి అందజేత



నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు శనివారం మండల ఉపాధ్యక్షులుగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. మండల ఉపాధ్యక్షులుగా నియామక పత్రాలు అందుకున్న వారిలో తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పోలేపల్లి యాదయ్య, గుండ్ల పొట్లపల్లి గ్రామానికి చెందిన కే.శంకరయ్య వెంకటేష్ నాయక్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన పోలేపల్లి యాదయ్య, గుండ్ల పొట్లపల్లి గ్రామానికి చెందిన కే.శంకరయ్య, వెంకటేష్ నాయక్, కృష్ణయ్యలు మాట్లాడుతూ తమకు మండల ఉపాధ్యక్షులుగా పదవి వచ్చేందుకు కృషి చేసిన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్‌కు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోస్గి మల్లేష్, శివ, రమేష్, శ్రీశైలం, నారాయణ నాయక్ శ్రీహరి, రఘు నాయక్ పాల్గొన్నారు.

ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న నాయకుడు అద్వానీ

- పాలమూర్ మోదీ బి శాంతికుమార్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భారత రాజకీయాలలో తనకంటూ ఒక్క ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న నాయకుడు మాజీ ఉప ప్రధాన మంత్రి లాల్ కృష్ణ అద్వానీ కి అత్యున్నతమైన భారతరత్న అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయమని పాలమూర్ మోదీ, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ ఒక ప్రకటనలో అన్నారు. 1980 వ సంవత్సరంలో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ నేడు తిరుగులేని స్థాయిలో ఉండడం కోసం ఎల్. కె అద్వానీ ఎంతో శ్రమించారని పాలమూర్ మోదీ కొనియాడారు. 1986 నుండి 1991 మధ్య రెండవ బిజెపి జాతీయ అధ్యక్షులుగా పనిచేసి బిజెపిని ప్రజల మధ్యలోకి తీసుకెళ్ళారని గుర్తుచేశారు. మెజారిటీ భారతీయుల మనోభావాలు ప్రతీకగా నిలిచి, దృఢ చిత్తంతో అయిన చేపట్టిన కరహాక్రమలు దేశ రాజకీయాలను ఎంతో ప్రభావితం చేసాయి. శ్రీ అద్వానీ గారి పెరు వినగానే ఎవరికైనా రథయాత్ర స్ఫురణకు వస్తుంది. అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం అద్వానీ చేసిన రథయాత్రను ప్రతి ఒక్క భారతీయుడు నిరంతరం గుర్తిస్తున్నారని శాంతికుమార్ పేర్కొన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం చేపట్టిన రథయాత్ర భారత రాజకీయ, పాలన వ్యవస్థలో కీలక మలుపును తీసుకొచ్చింది.సరైన సమయంలో ప్రభుత్వం లాల్‌కృష్ణ అద్వానీకి భారతరత్నతో సత్కరించడం చరిత్ర పుస్తకాల్లో ఉత్తమ ఎంపికగా నిలిచిపోతుంది అని ఇందుకుగాను మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో డీఈవో రవీందర్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యార్థులు కేవలం ఒకటి రెండు వృత్తి విద్యలకే పరిమితం కాకుండా శాస్త్రవేత్తలుగా ఎదగాలని మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ ఆకాంక్షించారు. స్థానిక ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రశ్నించేతత్వం పెంపొంది, పిల్లలు ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు ఆయన సూచించారు. విద్యార్థులు తమ అభ్యసించిన జ్ఞానాన్ని ఆచరించాలని అప్పుడే దాని విలువ పెరుగుతుందని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని 13 మండలాల నుంచి వచ్చిన 105 మంది విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సైన్స్ సంబరాల్లో ఉత్సాహంగా పాల్పంచున్నారు. అనంతరం వీరందరికీ డీఈవో బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ప్రశ్నాపత్రాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ విజయకుమార్, ఆ కళాశాల తెలుగు విభాగాధిపతి పుష్పలత, జెవివి అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు అశోక్ గౌడ్, వేణుగోపాల వర్మ, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, కోశాధికారి ప్రమోద్ కుమార్, పాటుగా గైడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయికి ఎంపికైన "చెకుముకి" విజేతలు వీరే:

ప్రభుత్వ పాఠశాల విభాగం తెలుగు మీడియం లో జడ్పీహెచ్ఎస్ కోడూరు, ఇంగ్లీష్ మీడియం లో మహాత్మ జ్యోతిబాపూలే హన్వాడ ప్రైవేటు పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో న్యూ రిషి హై స్కూల్ విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

వేసవిలో తాగునీటి ముప్పు

- రిజర్వాయర్లలో లభ్యం కాని నీళ్లు
- ఆర్‌డబ్ల్యూఎస్‌కు నిధుల గండం
- సర్పంచులు లేక నియంత్రణ కరువు

వేసవిలో తాగునీటికి కటకట

ఏర్పడనుందా.. మరో సారి మహిళలు రోడ్డు ఏక్కే పరస్థితులు నెలకొన్నాయా.. తాగునీటి రంగానికి నిధుల కొరత రానుందా... మిషన్‌బగీరథ ద్వారా సరఫరా అయ్యే నీరు ఇక నుండి ఆగిపోనుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. వేసవిలో ఎండలు పెరిగే నాటికి తాగునీటి కొరత ఏర్పడనుందనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మిషన్‌బగీరథకు నీళ్లు అందించే... ఎల్లూరు రిజర్వాయరుకు సైతం శ్రీశైలం ద్వారా వచ్చే నీరు ఆగిపోయిందని తెలుస్తోంది. ముఖ్యంగా ఆర్‌డబ్ల్యూఎస్ రంగానికి ఆరు ఏళ్లుగా నిధులు లేక నిర్వహణ లోప బూయిష్టంగా మారిందని దీనికి తోడు ఇప్పుడు సర్పంచులు సైతం తమ పదువులు కోల్పోవడంతో గ్రామాలను పట్టించుకునే నాథులే లేరని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని నల్లమల అటవీ సమీపంలో ఉండే ఎల్లూరు దగ్గర నుండి శ్రీశైలం వెనకి జలాల నుండి నీటిని తోడేందుకు రూ.2103 కోట్లు కెటాయించారు. నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేటతో పాటు ఉమ్మడి జిల్లా, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు తాగునీరు అందించేందుకు ఈ పథకాన్ని రూపొందించారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో ఐదు నియోజకవర్గాలు, 21 మండలాలు, నాలుగు మున్సిపాల్టీలకు తాగునీరు అందుతోంది. నాగర్‌కర్నూల్ 7,38,410 గ్రామీణ జనాభ ఉంది. 106327 పట్టణ జనాభా ఉంది. మొత్తం 844737 మంది జనాభా ఉన్నారు. నీటి శుద్ధీ కరణ కేంద్రాలు ఒకటి కొల్లా పూర్ మండలం ఎల్లూరు దగ్గర 31 ఎం ఎల్‌డి, గౌరిదేవి పల్లి దగ్గర 77ఎంఎల్‌డి, కల్వకుర్తి దగ్గర 60 ఎంఎల్‌డి, దోమలపెంట దగ్గర 3 ఎంఎల్‌డి కేంద్రాలు ఉన్నాయి. ఓహెచ్ఆర్‌లు 30ని పూర్తి చేశారు. 11 సంపులు, జిఎల్‌బీఆర్ 16ను పూర్తి చేశారు. పైపు లైను 2214.54 కిలోమీటర్లు పూర్తి చేశారు. 1519 కిలోమీటర్లు పూర్తి చేశారు.

ఖాళీ అవుతున్న రిజర్వాయర్లు

పనులు ఎన్ని పూర్తయినా.. నీళ్ల లేకుండా తాగునీటి సమస్య ఎలా తీరుతోంది. ముఖ్యంగా ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న ఉపరితల వనరులు పూర్తిగా అడుగంటాయి. ఇక మిగిలింది శ్రీశైలం వెనకి జలాల మీద ఆధార పడి ఉన్న ఎల్లూరుది ఇదే పరిస్థితి.మొదటి ఫేజ్ కింద గద్వాలకు సైతం తాగునీటి సమస్య తప్పదు. జూరాల రిజర్వాయరులో రోజురోజుకు నీటి ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇక మిగితా కోయిల్‌సాగర్, సింగోటం వంటి రిజర్వాయర్లు సైతం నీటి సమస్యను ఎదురుకుంటున్నారు.అందుకే అధికారులు తాగునీటి సమస్య ప్రత్యమ్నాయ చర్యలు తీసుకోవాలి. బోరు బావులను తవ్వించాలి. పాత వాటిని రిప్లేస్ చేయించాలి. ముఖ్యంగా తాగునీటి కోసం నిధలు కెటాయించి సమస్య రాకుండా చూడాలని పలు పార్టీలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి



ప్రతి ఏటా తాగునీటి సమస్య సర్వ సాధారణం అయ్యింది. ముఖ్యంగా ఈ సమస్య పరిష్కారం కోసం ఎక్కువ నీటిని రిజర్వ్ చేసుకోవాలి. ఈ పాలకులకు ముందు చూపు లేదు. అందుకే శాస్త్రీయంగా ఆలోచన చేయడం లేదు. ఉప్పటికైనా రాబోయే వేసవిని దృష్టిలో యుంచుకొని తాగునీటి సమస్య రాకుండా చూడాలని కోరుతున్నాం. లేకుంటే గతంలో మాదిరిగా ప్రజలు రోడ్డు ఎక్కు ఆందోళన చేయక తప్పదు.

వర్థం పర్వతాలు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి,
నాగర్‌కర్నూల్ జిల్లా



దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ



నవతెలంగాణ మిడ్జిల్

ఫిబ్రవరి 16న చేపడుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు , గ్రామీణ భారత్ బందుకు మేధావులు కార్మికులు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మండల శాఖ అధికారులు తహసీల్దార్ రాజు నాయక్, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఏపీఎం రాందాస్, అధికారులకు సమ్మె నోటీసులు కార్మికులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పది సంవత్సరాలు పూర్తయిందన్నారు. , అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని తెలిపారు. భారత్ వెలిగిపోతుందని, మోసపూరిత నినాదాలు ఇచ్చిన దేశ ప్రజలకు ఒరుగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు నేడు ఉద్యోగ కల్పన పడిపోయింది, నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి పడిపోయింది శ్రామికుల , వేతనాలు 20% తగ్గినాయి ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో నిలిచింది విమర్శించారు. మానవాభివృద్ధిలో191 దేశాల్లో ఇండియా 132 వ స్థానంలో ఉంది, హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన్ సూచి 2023 ప్రకారం 180 దేశాల్లో భారత్ 160 స్థానంలో ఉందన్నారు. బీజేపి నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరినాయి 2023 లో పాలకులు కార్పొరేట్లకు అప్పనంగా దోచిపెట్టిందన్నారు. , స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో 15 లక్షల డిపాజిట్ చేస్తానన్న మాటను మరిచిపోయారు. మోడీ విధానాల వల్ల మధ్యతరగతి జీవితాలు అతుకుల బతుకులుగా మారాయన్నారు. కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26000 వేలు నిర్ణయించి , నాలుగు లేబర్ కోర్టును రద్దు చేయాలన్నారు.విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలి ప్రభుత్వంగా సంస్థల వాటాల అమ్మడం ప్రైవేట్ పరం చేయడం ఆపాలి అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు భాగీ కృష్ణయ్య, అంగన్వాడీ టీచర్స్ గ్రామ పంచాయతీ కార్మికులు ఆశా కార్మికులు వివోఏ కార్మికులు సారిక, ఈమేలియా,మాధవి,చెన్నమ్మ,విజయలక్ష్మి,సుజాత,బాలస్వామి,యాదయ్య ,వెంకటయ్య ,సరిత, దేవమ్మ ,మైబు ,చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీవో 60 ప్రకారం వేతనాల అమలు చేయాలి :ఏఐటీయూసీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జీవో నెంబర్ 60 ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రి కార్మికులకు తక్షణమే వేతనాలు అమలు చేయాలని లేకపోతే కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె తప్పదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు.శనివారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు,పిఎఫ్,ఈఎస్ఐ పారదర్శకంగా చెల్లింపులు, జాతీయ, పండగ ,అర్జిత సెలవులు తదితర డిమాండ్ల సాధనకై ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ జీవన్‌కి డిమాండ్ సమ్మె నోటీసు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆస్పత్రి బ్రాంచ్ నేతలు కార్మికులు బి చెన్నయ్య, జే.నరసింహ, జి.మొగులన్న, బాలకోటి దేవానంద్ రామ కృష్ణ వీరాంజనేయులు, జీ.నరసింహులు, భీమయ్య, రాములు నాయక్, మహేష్,అంజి, మన్యం, వెంకటయ్య,పద్మమ్మ సువర్ణ నాగమ్మ,వెంకటమ్మ, నాగలక్ష్మి, చంద్రకళ, ఎల్లమ్మ,భాగ్యలక్ష్మి, వసంత, గీత, లక్ష్మి, బాలమణి, లక్ష్మమ్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.

అక్షరాస్యతపై అవగాహన



నవతెలంగాణ- బాలానగర్

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ బాలానగర్ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఆర్థిక అక్షరాస్యత ఎంవి.రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ కళాజాత బ్యాంకు పథకాలపై బ్యాంక్ స్కీమ్స్ పై ముఖ్యంగా సామాజిక భద్రత పథకాలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన నగదు రహిత లావాదేవీల పై సైబర్ మోసాలపై జీరో అకౌంట్స్ చిన్నారులకు స్కాలర్షిప్ పై మాటల ద్వారా పాటల ద్వారా మ్యాజిక్ షో ద్వారా స్కూల్ విద్యార్థులకు అర్థమయ్యే రూపకంగా తెలియజేశారు. పాఠశాల విద్యార్థులకు బ్యాంకులో లావాదేవీలు అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ కళాజాత బృందం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబా నగర్ రీజనల్ ఆఫీసు ఎఫ్ఎల్సి కౌన్సిలర్ సురేష్ రెడ్డి . బాలానగర్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ బి.స్వాతి.బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ దీపిక.క్యాషియర్ నరసింహ. శ్రీకాంత్ అటెండర్. శ్రీనివాస్ కళాజాత బృందం సభ్యులు. విజయ్ మెజీషియన్, వినోద్,డప్పు ప్లేయర్, పాఠశాల టీచర్స్.స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

రక్తదాన శిబిరం విజయవంతం



నవతెలంగాణ - మిడ్జిల్

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి శశిరేఖ బాలు, ఎంపీపీ సుదర్శన్ మాట్లాడుతూ, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకుడు లక్ష్మారెడ్డి అని కొనియాడారు. జడ్చర్ల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని నేటికీ ప్రజలు ఆయన వెంబడే ఉన్నారని తెలిపారు. బర్త్ డే వేడుక సందర్భంగా ప్రతి సంవత్సరం మిడ్జిల్ మండలం నుంచి చాలామంది కార్యకర్తలు రక్తదానం చేసేవారన్నారు. ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు రక్తదాన శిబిరం చేశారని తెలిపారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలనేదే లక్ష్మారెడ్డి లక్ష్యమ్ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసే విధంగా కార్యకర్తలకు పిలిపిచ్చేవారన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బాల్ రెడ్డి, పాండు, శ్రీనివాసులు ,సుకుమార్, విజయ నాయక్, భీమ్రాజు , బంగారు, జగన్ గౌడ్, గోపాలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు టీఆర్ఎస్ నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్ :మాజీమంత్రి,జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డా:సి.లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ రక్తదాన శిబిరానికి భారీ సంఖ్యలో బాలానగర్. రాజాపూర్. నవాబ్‌పేట,జడ్చర్ల,మిడ్జిల్ నుంచి అభిమానులు కార్యకర్తలు ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పిటిసిలు జన్మదిన వేడుకల్లోపాల్గొన్నారు. అభిమానులు,కార్యకర్తలు హాజరై దాదాపు 1023 యూనిట్ల రక్తదానం చేశారు.ముందుగా భారీ బైక్,కారు ర్యాలీ అనంతరం పలు కూడల్లో జన్మదిన వేడుకలు నిర్వహించి కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మహబూబ్‌నగర్ ఎంపి మన్నే శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రజనీ సాయిచంద్ హాజరై లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. .

నూతన సీఐ కి పలువురి శుభాకాంక్షలు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా పి శివకుమార్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. వివిధ ప్రజాప్రతి నిధులు, ప్రముఖులు,నాయకులు శుభాకా ంక్షలు తెలియజేశారు. టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం డి అంజాద్, కాంగ్రెస్ నాయ కులు ఖదీర్,సురేందర్, ఆరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రామచంద్రయ్య, ఏటీ వెంక టన్న, గోవిందు, గద్వాల రాములు,శ్రీహరి, ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి , ఆత్మకూరు టౌన్ మైనార్టీ అధ్యక్షులు ఎండి రఫీక్బ్వా,రాల కాజా ,రమేష్ ,శేఖర్, తదితరులు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయం భవనాల మార్పు కోసం పరిశీలన



నవ తెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం ఇరుకు గదులతో అద్దె భవనంలో కొనసాగుతుంది. కార్యాలయ మార్పు కోసం మండల కేంద్రంలోని,ప్రభుత్వ కార్యాలయాలు ఎంపీడీవో కార్యాలయం, ఏఈ కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అద నపు గదులను,ప్రైవేటు అద్దె భవనాలను జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుపతిరావు పరిశీలించారు.గత ప్రభుత్వ హయాంలో తహసీల్దార్ నూతన భవన నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టి, పనులు ప్రారంభించలేదు. పరిపాలన కోసం ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు అనువైన భవనాలను పరిశీలన చేయడం జరిగిందన్నారు. వీరి వెంట తహసీల్దార్ వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

ప్రత్యేక అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి

గ్రామ పంచాయతీకి నియమించబడిన ప్రత్యేక అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డి. అనుసూయ (సీతక్క) గ్రామ పంచాయతీకి నియామకైన ప్రత్యేక అధికారుల బాధ్యతలు, విధుల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఫిబ్రవరి, 7 నుండి 15 వరకు వారం రోజుల పాటు అయా జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య వారొత్సవాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రత్యేక అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయిలో ఏ ఒక్క ఇంటికి తాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు.పారిశుధ్య వారోత్సవంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ఎక్కడ. ఏమి సమస్యలు ఉన్నాయి, తాగునీటి కి పైప్ లైన్ లు ఎక్కడ లేవు, ఎక్కడైనా లీకేజీ లు ఉన్నాయా నీరు రాకపోవడానికి గల కారణాలు ఎంటి అనేది గుర్తించి పనుకు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఇందుకోసం నియోజకవర్గానికి 10 కోట్ల చొప్పున కేటాయించిన నిధులను సైతం ఖర్చు చేసుకోవచ్చున్నారు. ఇప్పటి వరకు తాగు నీటికి మిషన్ భగీరథ శాఖ వారు పర్యవేక్షించేదన్నారు. ఇక నుంచి గ్రామ పంచాయతీ నుండి ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో వెళుతుందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, నర్సరీల పర్యవేక్షణ, సెగ్రిగేశన్ షేడ్, ఉపాధిహామీ వంటి అన్ని కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేకాధికారులకు ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించి పంచాయతీ రాజ్ యాక్టుపై అవగాహన కల్పించారు. ఉపాధి హామీలో ప్రతి లేబర్ కు పని కల్పించటం, వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని వారికి పనిచేసెచోట తాగు నీరు, కనీస వైద్య సదుపాయం, నీడ కల్పించటం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 255 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించటం జరిగిందన్నారు. వారు బాధ్యతలు సైతం తీసుకున్నారని, సోమవారం ఫిబ్రవరి 5వ తేదీన ఒకరోజు ప్రత్యేకాధికారులకు ఒరియంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి పంచాయతీ రాజ్ యాక్ట్ పై అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. తాగునీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకునే విధంగా అదేశించటం జరిగిందన్నారు. ఫిబ్రవరి 7 నుండి 15 వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య వారొత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నియంత్రణ పై చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉపాధిహామీ పనులు ప్రతి జాబ్ కార్డ్ హెూల్డర్ కు పని కల్పించే విధంగా ఆదేశాలు జారిచేస్తామని ఎక్కడా సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సల్తనియ, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంత్ రావు, జిల్లా నుండి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, ఎంపీడీవో లు, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సాయి నీల



నవతెలంగాణ - పాన్‌గల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఐద్వ మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు చిట్టెమ్మ డిమాండ్ చేశారు. శనివారం పాన్గల్ మండల్ తెల్ల రాళ్లపల్లి తండాలో ఐద్వా మహిళా సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రధానంగా మహిళలకు 25 పైసల రుణాలు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేదని వారు విమర్శించారు తొమ్మిది అయిపోయిన మహిళలకు మాత్రం ఇలాంటి నిధులు కేటాయించలేదన్నారు మహిళలకు మహిళలకు రక్షణ కరువైందన్నారు. మతం పేరుతో కులం పేరుతో చిచ్చుపెట్టి ప్రజలకు మోసం చేస్తున్నారన్నారు. ప్రధానంగా ఉపాధి హామీ పథకంలో 360 రోజులు పని కల్పించవలసిన ప్రభుత్వాలు కనీసం 60 రోజులు కూడా పని కల్పించడం లేదన్నారు. చేసిన పని కూడా సరైన వేతనం ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి మహిళలకు ఇచ్చే హౌ మెనీ అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం గ్రామ అధ్యక్షులు అనిత కార్యదర్శి శాంతమ్మ భారతి మరున్ని పాల్గొన్నారు

సుంకులమ్మగుడి అభివృద్ధికి రూ.10 వేల విరాళం



నవ తెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని సుంకులమ్మ గుడి అభివృద్ధికి బజారు అమాలి సంఘం సభ్యులు పదివేల నగదు వితరణ చేశారు. గుడి చుట్టూ ప్రహరీ గోడ, సీసీ బెడ్ కోసం దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు.ఎవరికి తోచిన విధంగా వారు తమ వంతు సహకారంగా నగదు అందిస్తున్నారు. బజారు అమాలి సంఘం సభ్యులకు గుడి అభివృద్ధి నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్రం విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి

నవతెలంగాణ - మదనాపురం

కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రైవేటుకరణ నిలుపుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మదనాపురం మండల కేంద్రంలో కార్మికులతో కలిసి ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె వాల్ పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినా రైతాంగ ,కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు.బిజెపి అధికారం లోకి వస్తే ప్రతిసంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, నేడు ఉద్యోగ కల్పన పడిపోయిందని గుర్తు చేశారు.నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని ఆయన చెప్పారు. కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని వెల్లడించారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని, సమ్మె హక్కును కాలా రాస్తుందని ఆయన విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం ప్రైవేట్ పరం చేయడం ఆపేయాలని సూచించారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానం రద్దుచేసి, ఉద్యోగ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలన్నారు. ,కేంద్ర స్కీం లకు బడ్జెట్ పెంచాలని పేర్కొన్నారు.స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వేతనాలు చెల్లించి, అన్ని రకాల ఆహార వస్తువులపై జిఎస్టి ఉపసంహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం కార్యదర్శి నాగరాజు, రాధాకృష్ణ ,రమేష్ ,మన్యం, అంజనేయులు, రవి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీను, ఖాదర్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు గురుకుల అర్హత ప్రవేశ పరీక్ష

- జిల్లా కన్వీనర్ జీఎస్ రవీందర్

నవతెలంగాణ - మదనాపురం



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో 2024-2025 సంవత్సరం ఇంటర్ ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నేడు ఆదివారం అర్హత ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు మదనాపురం సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్, వనపర్తి జిల్లా గురుకులాల కన్వీనర్ గంభీరం రవీందర్ తెలిపారు.మండల కేంద్రంలో శనివారం నవతెలంగాణతో మాట్లాడారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష ఉంటుందని వెల్లడించారు.దరఖాస్తు చేసుకున్న వారు ఆన్‌లైన్‌లో హల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు గంట లోపే పరీక్షా కేంద్రానికి చేరుకొనేటట్లు తల్లితండ్రులు చొరవ తీసుకోవాలన్నారు.హల్ టికెట్లలో సూచించిన నియమాలను పాటించాలని సూచించారు.

న్యాయ యాత్ర జయప్రదం ; కేశం నాగరాజు గౌడ్

నవ తెలంగాణ - ఆత్మకూరు



మక్తల్ నియోజకవర్గంలో పాలమూరు న్యాయ యాత్ర 2 ఫిబ్రవరి, 2024 కృష్ణ మండలంలో ప్రారంభమైన యాత్ర ఆత్మకూరు పట్టణంలో ముగిసింది. ఈ న్యాయ యాత్రకు ముఖ్య అతిథులుగా నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, సీడబ్ల్యుసి శాశ్వత ఆహ్వాని తులు చల్ల వంశీధర్ రెడ్డి ,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , జిల్లా నాయకులు వచ్చారు. మండల నాయకులు , కార్యకర్తలు,పాద యాత్రలో పాల్గొని విజయవంతం చేసినం దుకు ప్రతి ఒక్కరికి కేశం నాగరాజు గౌడ్ దాన్యవాదాలు తెలిపారు.

విద్యారంగంపై అబద్ధాల బడ్జెట్ : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ - ఆత్మకూరు

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) అమరచింత రెండవ మండల మహాసభ మండల కేంద్రంలోని మత్స్య కార్మిక సంఘం భవన్లో నిర్వహించడం జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆది హాజరై మాట్లాడుతూ...కేంద్ర ఓటాన్ బడ్జెట్ ప్రవేశ పెడుతూ బడ్జెట్ సమావేశాల్లో దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వాస్తవాలకు బహు దూరంగా మాట్లాడారని, ఉన్నత విద్యారంగంలో 28శాతం విద్యార్థినీల ఎన్ రోల్ మెంట్ పెరిగిందనడం, సైన్స్, టెక్నాలజీ ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో విద్యార్థినీల చేరిక 43శాతం గా ఉందని ప్రపంచంలోనే ఇది అత్యుత్తమమైనది అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిజెపి అధికారం చేపట్టాక విద్యార్థినీలు చదువులకు దూరమయ్యారని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో, కేంద్రీయ పాఠశాలల్లో, నవోదయల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. స్కిల్ ఇండియా ఏర్పాటు చేసి ఒకటి పాయింట్ ఎనిమిది కోట్ల మంది యువతను స్కిల్డ్ యువతగా తీర్చిదిద్దామనని తెలిపారని, ఎన్ని లక్షల యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారు సమాధానం చెప్పాలన్నారు. నూతన ఐటిఐ లు, ఐఐటీలు, మెడికల్ కళాశాలలు, ఐఐఎం లు ఏర్పాటు చేసినట్లు గొప్పలు చెప్పారని, కానీ ఆయా కళాశాలలో మౌలిక సదుపాయాల కొరత విద్యార్థులను తీవ్రంగా వేధిస్తోందని అన్నారు. ప్రభుత్వమే 390కి పైగా ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులిచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేశారన్నారు.ఏకలవ్య పాఠశాలలు, సైనిక స్కూల్స్ తదితర ఏర్పాటు చేసినట్లు చెప్పిన దేశంలో నూతన విద్యాసంస్థలు ఏక్కడ ప్రారంభం కాలేదు. నూతన విద్యావిధానం అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు విద్యారంగానికి లేవని, నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగానికి ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలు చేస్తుందని ఎస్ఎఫ్ఐ అభిప్రాయం వ్యక్తం చేసింది. దేశంలో విద్యాప్రమాణాలు పెరగాలంటే బడ్జెట్ కేటాయింపులు పెరగాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.అదేవిధంగా ఈనెల 8న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ మహాసభల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్,రాకేష్ శ్రీకాంత్,గణేష్ తదితరులు పాల్గొన్నారు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు కు, జిల్లా విద్యాధికారి కార్యాలయం సూపర్డెంట్ కు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో పాల్గొంటామని సమ్మె నోటీసులు అందించారు. మధ్యాహ్న భోజన పథకంలో పని చేసే వారిని కార్మికులుగా గుర్తించాలన్నారు.కనీస వేతనం రూ. 26,000గా నిర్ణయించి, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. వనపర్తి జిల్లాలో గత ఐదు నెలలుగా బకాయి పడ్డ వేతనాలు ,పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ,కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న వేతనం 1000 రూపాయలతో ,పాటు గత ప్రభుత్వం 2000 పెంచుతూ జీవో ఇచ్చింది గాని 3000 జీతం నేటికీ అందడం లేదని, కొన్ని జిల్లాల్లో 3000 వేతనం ఇస్తున్న మన జిల్లా అధికారులు సరైన వేతనాలు అందించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి, జిల్లా కలెక్టర్ చొరవచేసి బకాయి పడ్డ వేతనాలు 3000 చొప్పున ఏరియర్స్ తో సహా ఇవ్వాలని బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ అనుబంధం జిల్లా కన్వీనర్ విమల, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, యూనియన్ జిల్లా నాయకులు మన్నెమ్మ,లక్ష్మమ్మ, కురువమ్మ ,రేణుక, కళమ్మ బాలేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి కృషి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల ప్రభుత్వ సలహాదారులుగా ఎంపికైన షబ్బీర్ అలీ కేరళ రెవెన్యూ శాఖ మంత్రి లను వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి రాష్ట్ర సచివాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కార్యా లయాన్ని ప్రారంభో త్సవానికి హాజర య్యారు ఈ సందర్భ ంగా పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి మాట్లాడు తూ నా దత్తత అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒక వీరుడి ని గెలిపించారంటూ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం ముందుచూపుతో ప్రభుత్వ సలహాదారుడిగా షబ్బీర్ అని ఎంపిక చేయడం జరిగిందని దీనికి సంబంధించి శనివారం నాడు సచివాలయంలో ప్రత్యేక కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు అనం తరం వీరంతా ప్రత్యేకంగా సమావేశమయ్యారు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు చర్చించారు భూమాత పోర్టల్ ఏర్పాట్లు చేపట్టవల సిన పలు కీలక అంశాలపై చర్చించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం అనువైన సాంకేతిక పద్ధతులపై వారు సు దీర్ఘంగా చర్చించారు

బాల్య దశను దుర్వినియోగం చేసుకోవద్దు



- బాలల సంరక్షణ అధికారి సురేందర్

నవతెలంగాణ - వనపర్తి :

బాల బాలికలు బాల్యదశలో దుర్వినియోగం మంచి ప్రమాణాలతో జీవితాన్ని మలుచుకోవాలని బాలల సంరక్షణ అధికారి సురేందర్ అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని అప్పరాల గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాల లో వనపర్తి జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కులు-చట్టలపైన అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి సురేందర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చదువును అత్యంత శ్రద్ధాసక్తులతో చదవాలని, ఎవ్వరూ కూడా బాల్యాన్ని దుర్వినియోగం చేసుకోకుండా మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ చదవాలని సూచించారు. బాల్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలి అంటే అందరితో కమ్యూనికేషన్ ఉంచుకోవాలన్నారు. ఏదైనా జరిగితే తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేసేలా ఉండాన్నారు. 10 వ తరగతి అయిపోయిన అమ్మాయిలకు బాల్య వివాహం చేయాలని చూసిన, బడిమనేయలని చూసినా, చైల్డ్ లైన్ నెంబర్‌కి కాల్ చేసి చెప్పాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ రవిరాజు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు సస్యశ్యామలం

- ఆల అండదండలతో అభివృద్ధిలో మెరుగు
- తొలి సర్పంచులుగా
- డెబ్బై శాతం పనులు మావే ...
- సన్మాన సభలో సర్పంచులు..ఎంపిటీసీలు



మదనాపురం ;తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు అన్నారు. మదనాపురం మండలం ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో శనివారం నాడు ఎంపీడీఓ నాగేందర్ అధ్యక్షతన సన్మాన సభను చేపట్టారు.ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎంపిపి జన్ను పద్మావతమ్మ,జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ మాట్లాడారు.గ్రామాల అబివృద్ధికి సర్పంచుల సేవలు మరువలేనివన్నారు.కొన్ని జీపిలో బీద పరిస్థితిలో ఉండి కూడా ప్రజల ఆకాంక్ష కోసం కృషి చేసిన వారు ఉన్నారని,ఎప్పటికైనా అధికారులకు,సర్పంచులకు గాని తమ వంతు సహకరం ఉంటుందని గుర్తు చేశారు. తాండాలకు భగీరథ నీరు వచ్చాక ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని అంతకు ముందు బిందెలతో కిలో మీటర్ల మేర గోసలు పడేవాల్లమని తాండాల సర్పంచులు పేర్కొన్నారు.రాష్ట ఏర్పాటు తరువాత మొదటి సర్పంచులుగా ఉన్నామని,మా హయాంలోనే డెబ్బై శాతం పనులు గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టి అన్ని వసతులతో ఏర్పాట్లు చేశామన్నారు.వచ్చే ప్రజాప్రతినిధులకు కూడా నూతనంగా పనులు చేయడానికి వీలు లేనంతగా అభివృద్ధి గావించామన్నారు.అనంతరం ఆయా గ్రామాల అధికారులు మాట్లాడారు.ఐదేండ్ల పాలనలో సర్పంచులు గ్రామాల ప్రజల శ్రేయస్సుకు పాటు పడ్డారని,ఇక ముందు ఏ అవసరం ఉన్నా సహకారంగా ఉండాలని సూచించారు.ఎంపిపి,జడ్పీటిసి అధ్వర్యంలో అధికారులు సర్పంచులను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి యాదమ్మ,తహసిల్దార్ అబ్రహాం లింకన్,ఎంపీడీఓ నాగేందర్,ఎంపీఓ పుష్ప,కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయ భవనానికి స్థలం కేటాయించండి

- జిల్లా కలెక్టర్ కు కాంగ్రెస్ నాయకులు వినతి



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం భవన నిర్మాణానికి స్థల సేకరణ కోసం స్థలం కేటాయించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ను వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవనం కోసం ఆ పార్టీ నాయకులు శనివారం కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంతో కాలంగా వనపర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు. వనపర్తి జిల్లా కావడంతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, కావున వనపర్తి పట్టణ పరిధిలో సుమారు 2 -00 ఎకరాల వరకు స్థలం కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్తల లక్కాకుల సతీష్, కౌన్సిలర్స్ బ్రహ్మం, సుమిత్ర యాదగిరి, లక్ష్మీ రవి యాదవ్ జయసుధ మధు గౌడ్ వెంకటేశ్వర్లు చీర్ల సత్యం విభూతి నారాయణ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ వనపర్తి పట్టణ ఓబిసి అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వనపర్తి జిల్లా నాయకులు రామ్‌రెడ్డి, ఆర్‌బి రవి, ఈశ్వర్ గౌడ్ ,నరేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు టీఎస్ యూటీఎఫ్ విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట హై స్కూల్‌లో ఆదివారం విస్తృత స్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు పొట్లపల్లి మహేష్ బాబు, నాగపురి చంద్రశేఖర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను, పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల పాత్ర, స్కూల్ అభివృద్ధి, కొత్త టీచర్ల నియామకం, ఉపాధ్యాయుల డీఏలను విడుదల, పీఆర్సీ కమిటీ వేతన సవరణ, పాఠశాలల నిర్మాణం వంటి సమస్యలను చర్చిస్తామన్నారు. ఇట్టి ఉపాధ్యాయ సమస్యల సమావేశానికి ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ సంఘం మండల అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంజనేయులు, లక్ష్మీపతి, రాజు, నరేష్, మహేష్‌లు ఉన్నారు.

వంగూరు ఎస్ఐగా మహేందర్

వంగూరు : నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎస్ఐగా విధులు నిర్వహించిన మహేందర్ శనివారం వంగూరు నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు శాంతియుతంగా పరిష్కరిస్తానని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వంగూరులో రెండేళ్ళ విధులు నిర్వహించిన ఎస్ఐ సూగూరి కురుమూర్తి కోడేరుకు బదిలీపై వెళ్లారని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, మైనర్ విద్యార్థులు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహనాలు నడిపితే కఠిన చర్యలతో పాటు తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. అనుమానాస్పదంగా వ్యక్తులు కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

వెంకట్ రావుకు ఘన నివాళి

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కృపాకర్ రావు అల్లుడు అచ్చంపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయిన వెంకట్ రావు రోడ్ ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం ఉస్మానియా ఆస్పత్రిలో వెంకట్ రావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గ్రామ శాఖ సమావేశం

ఉప్పునుంతల : మండలం పరిధిలోని రాయిచెడు గ్రామంలో శనివారం గ్రామ శాఖ సమావేశం సభ్యత్వ పునరుద్ధరణ నిర్వహించారు. ఈ సమావేశాల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశీయ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్, గ్రామ నాయకులు బక్కయ్య, అంజనయ్, బుచ్చయ్య శ్రీను, వెంకటయ్య, నోముల లింగమయ్య, గొడుగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరజు సురేష్‌కు సన్మానం ..

వెల్దండ : మండల కేంద్రానికి చెందిన సింగరాజు సురేష్ ఇటీవల వెలువడిన వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగాల ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగం సాధించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సురేష్‌ను వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు ఎర్ర శ్రీనులు వేరువేరుగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రంలో సమీర్ బాబా, రాజు, శ్రీశైలం, శ్రీకాంత్, ఖాదర్, సాదిక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు

కొల్లాపూర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్ అలీకి రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు అభినందన

తెలకపల్లి : మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శనివారం నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో ప్రతిభ కనబరిచి జిల్లాలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకొని రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షకు ఎంపి కైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మల్లికార్జున్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు వైష్ణవి, లాల్ కుమార్‌లను, విద్యార్థులను ఈ స్థానంలో నిలిచేలా కృషి చేసిన పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయు లు వెంకటేష్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

తిమ్మాజీపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలనా దినోత్సవం శనివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను చక్కగా బోధించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో బాధ్యత టీచర్స్ మీద గౌరవం చదువు విలువ క్రమశిక్షణ అలవడుతాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రధానోపాధ్యాయులుగా ఆరవింద్, కలెక్టర్‌గా విజిత, డీఈవోగా పూజిత, ఎంఈఓగా మనుషా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులలో ఉత్తమ బోధన చేసిన వారిని గుర్తించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణశెట్టి ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ఉన్నారు.

నూతన ఎస్ఐలకు సన్మానం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పోలీసు స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సతీష్‌ను పోలీస్ స్టేషన్‌కు మాడమాన్ దీన్నే, యాపట్ల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎస్ఐ సతీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలవాలు కప్పి సన్మానించారు. మారేడుమాన్ దిన్నె మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి గౌడు, యాపట్ల మాజీ సర్పంచ్ సీతారాం నాయక్, చంద్రబండ తండా కాంగ్రెస్ నాయకులు కేతావత్ శంకర్‌నాయక్, తారునాయక్, బాలునాయక్, భాస్కర్‌నాయక్, సోమనాథ్‌నాయక్, గోపాల్‌నాయక్, లాల్యానాయక్, హరిసింగ్ నాయక్, శంకర్‌నాయక్, రామశీలనాయక్‌లు, జొన్నలపాడు దాసరి సాయికుమార్ యాదవ్, సంజీవరావు, యాపట్ల సురేష్, వెంకటరమణ, భగత్‌సింగ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : నూతనంగా నియమితులైన వెల్దండ ఎస్ఐ రవిని మండల మాదిగల ఐక్య వేదిక నాయకులు, తదితర మండల నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల మాదిగల ఐక్య వేదిక నాయకులు మీసాల అంజయ్య, కొయ్యల పుల్లయ్య, తలారి జంగయ్య, కొప్పు అంజయ్య, పకాడి జగదీశ్వర్, గుద్దటి కిష్టాల్, పకాడి శశి, ఈదులపల్లి శ్రీను, ఎంపీటీసీ రాములు, మల్లయ్య యాదవ్, రాజు నాయక్ పాల్గొన్నారు.

ద్యాప నిఖిల్ రెడ్డికి అరుదైన గౌరవం..

ఊరుకొండ : మండల బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు ద్యాప నిఖిల్‌రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. మండల పరిధిలోని రేవల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆయ్యుబ్ పాష ఆధ్వర్యంలో మాదారం సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి సర్పంచ్ పదవి విరమణ సందర్భంగా గజమాలతో ఘనంగా సత్కరించి, ఫోటో ఫ్రేమ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డీఎస్ఆర్ యువసేన సభ్యులు మాట్లాడుతూ ద్యాప నిఖిల్‌రెడ్డి గత 5ఏండ్లుగా మండలంలో చేసిన సేవల్ని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆయ్యుబ్ పాష, గెలవలయ్య, వెంకటయ్య, తారకేశ్, బంగారు, ఖాజా, ఫరీద్, బాలరాజ్, జగత్ రెడ్డి, ఖలీలు, జంగి రెడ్డి, బాలయ్య, శేఖర్, జంగయ్య, డీఎస్ఆర్ యువసేన సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

సమ్మెకు మధ్యాహ్నం భోజన కార్మికుల మద్దతు

కల్వకుర్తి : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెకు మధ్యాహ్నం భోజన కార్మికులు మద్దతు తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నోటీస్ ఇచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెకు మద్దతు ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు బడ్జెట్‌లో అదనంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కార్మికులకు సరైన వసతులు కల్పించడం లేదన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు అనురాధ, శాంతమ్మ, నిర్మల, యాదమ్మ, లక్ష్మి, కాశమ్మ, వెంకటమ్మ, మంజుల, యాదమ్మ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డీఎస్ఆర్

ఊరుకొండ : మండలంలోని మాదారం గ్రామానికి చెందిన మిడ్జిల్ వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్‌రెడ్డి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5వేలు, అలాగే ప్రమాదంలో మృతి చెందిన జగబోయినపల్లి గ్రామ బూరమోని కృష్ణయ్య కుటుంబానికి రూ.5వేలు, రాంరెడ్డిపల్లి జనార్ధన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా రూ.5వేలు మొత్తం రూ.15వేలు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, డీఎస్ఆర్ యువసేన సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

డ్రమ్ సిడర్ పద్ధతి లాభదాయకం : వ్యవసాయ విస్తరణ అధికారి



పెద్దకొత్తపల్లి : యాసంగి వరి పంటను రైతులు పద్ధతి పాటిస్తే లాపదాయకమని పెద్ద కార్పాముల వ్యవసాయ విస్తరణ అధికారి జానకి రాములు రైతులకు వివరించారు. శనివారం మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో యాసంగి వరిపంటను సాగు చేసిన రైతు మడ్డి రాజు పొలానికి వెళ్లి పంటను పరిశీలించారు. ఈ పద్ధతిలో వేయడం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించి. డ్రమ్ సీడర్ సాగు వల్ల కలిగే లాభాలు సాధారణ పద్ధతిలో వేసుకోవడం ద్వారా ఎకరానికి 25 నుంచి 30 కేజీల విత్తనము అవసరమవుతుంది. కానీ ఈ పద్ధతిలో సాగు చేసుకుంటే ఎకరానికి 10 నుంచి 12 కేజీల విత్తనం మాత్రమే అవసరం అవుతుందని, కూలీల ఖర్చు తగ్గుతుందన్నారు. ఈ పద్ధతిలో నారును పెంచి పెకిలించి ప్రధాన మడిలో నాటవలసిన అవసరం లేనందువల్ల మొక్క యొక్క వేరు వ్యవస్థ దెబ్బతినదని. అందువలన ఈ పంట 10-15 రోజుల ముందుగా కోతకు వస్తుందని ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మడ్డి రాజు, మడ్డి సత్యం, గడ్డంపల్లి బాలరాజు, గొద జగదీష్, ఇతర రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

- కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నవతెలంగాణ-కందనూలు

గ్రామపంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శనివారం ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డి.అనసూయ (సీతక్క) గ్రామ పంచాయతీకి నియామకం అయినా ప్రత్యేక అధికారుల బాధ్యతలు, విధుల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఫిబ్రవరి 7 నుండి 15 వరకు వారం రోజుల పాటు ఆయా జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రత్యేక అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయిలో ఏ ఒక్క ఇంటికి తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. పారిశుధ్య వారోత్సవంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ఎక్కడ ఏ సమస్యలు ఉన్నాయి, తాగునీటికి పైప్ లైన్‌లు ఎక్కడ లేవు, ఎక్కడైనా లీకేజీలున్నాయా నీరు రాకపోవడానికి గల కారణాలు ఏంటి అనేది గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఇందుకోసం నియోజకవర్గానికి 10కోట్ల చొప్పున కేటాయించిన నిధులను సైతం ఖర్చు చేసుకోవచ్చన్నారు.



ఇప్పటి వరకు తాగునీటికి మిషన్ భగీరథ శాఖ వారు పర్యవేక్షించేదని, ఇక నుండి గ్రామ పంచాయతీ నుండి ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో వెళ్తుందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, నర్సరీల పర్యవేక్షణ, సెగ్రిగేశన్ షెడ్, ఉపాధి హామీ వంటి అన్ని కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేకాధికారులకు ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించి పంచాయతీరాజ్ యాక్ట్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీలో ప్రతి లేబర్‌కు పని కల్పించటం, వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని వారికి పనిచేసెచోట తాగునీరు, కనీస వైద్య సదుపాయం, నీడ కల్పించటం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో 461 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. వారు బాధ్యతలు సైతం తీసుకున్నారని, త్వరలోనే ఒకరోజు ఒరియంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి పంచాయతీ రాజ్ యాక్ట్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. తాగునీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకునే విధంగా అదేశించామన్నారు. ఫిబ్రవరి 7 నుండి 15 వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నియంత్రణపై చర్యలు తీసుకునే విధంగా చూస్తామన్నారు. ఉపాధిహామీ పనులు ప్రతి జాబ్ కార్డ్ హోల్డర్‌కు పని కల్పించే విధంగా ఆదేశాలు జారిచేస్తామని ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సల్తనియ, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంత్‌రావు, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అధికారులు డీఆర్‌డీఏ పీడీ నర్సింగరావు, డీపీఓ కృష్ణ, జెడ్పీ సీఈవో ఉష, ఈఈ పీఆర్ దామోదర్ రావు, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రావు, ఎంపీడీవోలు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ- కందనూలు

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ డే సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ సబిత సందర్శించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వార్డును సందర్శించి వారి బాగోగులు, చికిత్స విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబితా మాట్లాడుతూ క్యాన్సర్ రాకుండా మంచి ఆహార నియమాలు జీవితంలో చెడు వ్యసనాలకు పోకుండా బీడీ, పాన్ మసాలా, సిగరెట్టు లాంటివి వాడకూడదన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకొని ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు. క్యాన్సర్ మొదటి దశలో ఉన్నప్పుడు మనం త్వరగా నివారించగలం మనం అశ్రద్ధ చేస్తే రెండు, మూడు, నాలుగువ దశలో క్యాన్సర్ బయటపడితే నివారించడం చాలా కష్టమన్నారు. దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవారు అప్పుడప్పుడు క్యాన్సర్ టెస్ట్‌ను చేయించుకోవాలన్నారు. అలాగే రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పి.మౌనిక, ఆస్పత్రి ఇన్చార్జ్ డాక్టర్ అజయ్, డాక్టర్ రోహిత్, డాక్టర్ దశరథం, ఇన్చార్జ్ డీఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, డిప్యూటీ బీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటదాస్, ప్రోగ్రాం ఇన్చార్జి డాక్టర్ కృష్ణమోహన్, అడ్వకేట్ షాప్ ప్రసాద్ రావు, శ్రీరామ్, హర్ష బోనాసి రామచందర్, సంస్థ సిబ్బంది కేశవరెడ్డి, ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

హక్కులకై ఉద్యమించండి : సీఐటీయూ

నవతెలంగాణ-కొల్లాపూర్

కార్మికుల హక్కులకై ఉద్యమించండని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం కొల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ ఆధ్వర్యంలో ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, అమాలి కార్మికులతో సమ్మె సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేదలపై భారం మోపింది. కనీస వేతనాలు ఇవ్వకుండా 12గంటల పని దినాలను పెంచి కార్మికుల నడ్డి విరుస్తున్నారన్నారు. కనీస వేతనం రూ.26వేలు డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మూడోసారి ఎలా అధికారంలోకి రావాలని అయోధ్యలో రామ మందిరాన్ని ముందుకు తీసుకొచ్చి ఊరు ఊరునా జై శ్రీరామ్ అనే నినాదం ఇవ్వడంతో కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యం ప్రజలందరూ మరిచిపోయి జైశ్రీరామ్ నినాదం ఎత్తుకున్నారు. పుణ్య దంపతులు చేయాల్సిన బాలరాముడి ప్రాణ ప్రతిష్టను నరేంద్ర మోడీ ఒంటరిగా చేయడంతో దేశంలో ఉన్న ప్రజలందరికీ అరిష్టం జరుగుతుందని పండితులు, వేద గురువులు చెప్పినా అవన్నీ పెడచెవిన పెట్టి బాలరాముడి ప్రాణ ప్రతిష్ట చేశారు. ఇది ఎన్నికల కోసం తప్ప ప్రజల మీద ప్రేమతో కాదన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెతో అయినా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కళ్ళు తెరవాలన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను చెప్పి ఉన్న ఉద్యోగాలను తీసేశాడన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అయితే 9 ఏండ్లకు 18 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. కానీ దేశంలో నరేంద్ర మోడీ ఉద్యోగాలు ఇవ్వకుండా కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తూ లౌకిక రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తున్నాడన్నారు. 16న జరిగే సమ్మెను కార్మికవర్గం జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, గ్రామపంచాయతీ జిల్లా కార్యదర్శి మల్లేష్, చిట్టెమ్మ, ఐకేపీ, వీఓఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షు లు, నరసింహ, లక్ష్మి ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకురాలు శ్రీదేవి, గౌరమ్మ, రాణి, అంగన్వాడి యూనియన్ నాయకురాలు హుస్సేన్ అమ్మ, మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు చిరంజీవి, రామస్వామి, హమాల్ యూనియన్ నాయకులు సత్యం, లక్ష్మణ్, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.



రైతు వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలి : రైతు సంఘం





నవతెలంగాణ-కందనూలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, అధ్యక్షులు చిలుక బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, భారత దేశ రైతాంగానికి హాని చేసే విధంగా ఉందన్నారు. గత సంవత్సరం కన్నా ఎరువులపై ఇచ్చే సబ్సిడీని భారీగా తగ్గించడంతో దేశవ్యాప్తంగా ఎరువుల ధరలు విపరీతంగా పెరిగి రైతులు వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా భారతదేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకై ఈ విధంగా బడ్జెట్‌లో కోతలు విధిస్తున్నారని, అలాగే ఫసల్ భీమా పథకం కూడా లోప భూయిష్టంగా ఉండటంతో ఇన్సూరెన్స్ కంపెనీలు వేలకోట్లు లబ్ధి పొందుతున్నారని పంటల బీమా పథకాన్ని ఆయా రాష్ట్రాల్లోని రైతులకు అనుకూలంగా సవరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ సవరించకపోతే జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మతతత్వ రైతు వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, నాయకులు నరేందర్ రెడ్డి, ఏ.సత్యం, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.బాలపీర్ శనివారం మండల కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు రైతు వ్యతిరేక బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి రూ.2,22,281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది రూ.1,17,528.79 కోట్లు మాత్రమే అన్నారు. వ్యవసాయరంగాభివృద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థిక మంత్రి పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పినా వాస్తవ బడ్జెట్‌లో అందుకు సంబంధించిన కేటాయింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయరంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకుందన్నారు. కార్యక్రమంలో రైతులు నాగేశసి, బాలకృష్ణ, శివశంకర్, రామకృష్ణ, బాలయ్య, నరసింహయ్య, భూమయ్య, రాముడు, శ్రీను పాల్గొన్నారు.

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

- ఘనంగా శకటోత్సవం



ఊరుకొండ : నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఉరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు హనుమాన్ నామస్మరణతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా ఉదయం ఊరుకుంట పేట చిరువెల్లి కృష్ణమూర్తి శర్మ అర్చకుల వారి గృహం నుండి ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తిని పల్లకిలో ఊరేగింపుగా బ్యాండ్, మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రవేశం చేశారు. ధ్వజారోహణం మూల స్వామి వారికి పంచామృతాభిషేకం స్వామివారికి నూతన వస్త్రధరణ వెండి అభర ణాలతో అలంకారాలు.. సహస్ర నామార్చన అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఎద్దుల బండ్లు, వివిధ రకాల వాహనాలు స్వామివారి ఆలయం చుట్టూ హనుమాన్.. జైశ్రీరామ్.. గోవిందా గోవిందా నామస్మరణతో శకతోత్సవం(బండ్లు తిరుగుట) ప్రారంభించారు. శకతోత్సవాన్ని ఆలయ కార్యనిర్వహణ అధికారి సత్య చంద్రారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ ప్రాంతాల భక్తులు జెండా ఊపి శకటోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, వివిధ గ్రామా ల పెద్దలు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి కాక సుదూర ప్రాంతాల నుండి భక్తులు ప్రత్యేక వాహనాలలో తండోపతండాలుగా తరలివచ్చారు.



గిరిజనులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో గిరిజనులకు కేవలం 13వేల కోట్లు మాత్రమే కేటాయించి తీవ్రంగా నిరాశపరిచిందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.అశోక్, ఎం.శంకర్ నాయక్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన గత పదేళ్ల కాలంలో గిరిజనుల అభివృద్ధికి నూతన పథకాలను ప్రవేశపెట్టి వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి ఖర్చు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. గిరిజనులకు కేటాయించిన నిధులను సైతం ఖర్చు చేయలేని అసమర్థ ప్రభుత్వమని విమర్శించారు. గిరిజన ఆవాసాల్లో మౌలిక సదుపాయాల కల్పన, గిరిజనుల విద్య ఆరోగ్యం ఉపాధి వంటి కీలక రంగాల్లో నిధులను పెంచకపోగా గతం కంటే తగ్గించడం గిరిజనులను మోసం చేయడమేనన్నారు. గిరిజనుల అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారిన కేంద్ర బీజేపీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడంతోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని పిలుపునిచ్చారు.

16న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

కందనూలు : దేశవ్యాప్తంగా కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాల ని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.అశోక్ పిలుపునిచ్చారు. శనివారం నాగర్ క ర్నూల్ సివిల్ సప్లై ఎస్ఓకు సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు, పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని డి మాండ్ చేశారు. హమాలీలకు పని భారం తగ్గించాలని, అసంఘటిత కార్మికుల కు యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీం ప్రవేశపెట్టాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం ఆపాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరిం ప చేయాలని 14 ముఖ్యమైన వస్తువులను ప్రజలకు అందించాలని డిమాండ్ చే శారు. లేబర్ కోర్టులను రద్దు చేసి కార్మికుల హక్కులను కాపాడాలన్నారు. కార్యక్ర మంలో హమాలీలు వెంకటయ్య, రాములు, కృష్ణయ్య, నిరంజన్ పాల్గొన్నారు.

4న జిల్లా స్థాయి సదస్సు

కందనూలు : ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీల ఆధ్వర్యంలో లక్ష్మణాచారి భవన్, ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో నిర్వహించే జిల్లాస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు ఒక ప్రకటనలో పిలుపునిచ్చాయి. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం పోస్ట్ ఆఫీస్ ఎదురుగా జిల్లా సదస్సుకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ శనివారం నాగర్‌కర్నూల్ మండలం గుడిపల్లి, పెద్దాపూర్, నాగనూలు గ్రామాల మధ్యాహ్న భోజన వంట కార్మికులతో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు తైలి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదివారం నిర్వహించే జిల్లాస్థాయి సదస్సుకు అన్ని కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని. వాటి అనుబంధ సంఘాల కార్మికులు అందరూ సంఘటిత, అసంఘటిత కార్మికులు, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులు మధ్యా హ్న భోజన కార్మికులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, ఉపాధి హామీ పథకం కూలీలు, ఆటో డ్రైవర్ కార్మికులు, భవన కార్మికులు, చిన్న సన్నకారు రైతులు, హమాలీలు, కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు, మిషన్ భగీరథ కార్మికులు, ఎంజి కేవీఎల్ఐ కార్మికులు, సెకండ్ ఏఎన్ఎంలు పాల్గొనాలన్నారు.


విద్యారంగానికి బడ్జెట్ పెంచాలి : బీఎస్ఎఫ్

కందనూలు : బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో పూర్తిగా విద్యారంగాన్ని విస్మరించిందన్నారు. విద్యారంగానికి 10శాతం, అవసరమైతే అంతకంటే ఎక్కువ నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2.61శాతాన్ని కేటాయించడం సరైన పద్ధతి కాదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిధులు ఏమాత్రం సరిపోవన్నారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణలో ఐఐఐటీ, ఐఐటీలతో పాటు జిల్లాకు ఓ నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న బడ్జెట్‌లో ఆ ఊసే లేదని విమర్శించారు. తెలంగాణ పట్ల బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ఒకవైపు నాణ్యమైన విద్య అందిస్తామని అబద్ధపు మాటలు చెబుతూ నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయకరణకు ప్రోత్సహిస్తుందన్నారు. అలాగే చాలామంది విద్యార్థులకు ఉద్యోగాలు రాక ఇప్పటికీ ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాబట్టి ఈ దేశంలో పేద, మధ్యతరగతి, వెనుకబడిన కులాల, బడుగు బలహీన విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను తక్షణమే పెంచాలన్నారు.

స్పెషల్ ఆఫీసర్‌కు సన్మానం

ఉప్పునుంతల : రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున స్పెషల్ ఆఫీసర్లను కేటాయించిన ప్రభుత్వ యంత్రాంగం, గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపడుతూ మండలంలోని వెల్టూర్ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ మండల వెటర్నరీ డాక్టర్ గెజిటెడ్ అధికారి కె.నరేందర్ నియమించడంతో శనివారం గ్రామానికి వచ్చిన సందర్భంగా పంచాయితీ కార్యదర్శి ఉమాశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, గ్రామ నాయకులు గుద్దటి బాలరాజు, ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ జిల్లా సభ్యులు ఉప్పరి బాలరాజు, గాడి శ్రీనివాస్ స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు.

ప్రజాసేవ చేయడం అదృష్టం



వెల్దండ : ప్రజాసేవ చేయడం అదృష్టంగా భావించాలని మాజీ సర్పంచ్ కుమార్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అల్లం తోట బావి తండాలో గ్రామ పాలక వర్గంకు అభినందన సభ గ్రామ సెక్రెటరీ నదకిషోర్ ఆధ్వ ర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సన్మానం నిర్వహించారు. ముందు ముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కడురామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవినాయక్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనునాయక్, అరుణ్ నాయక్, సుదీర్‌నాయక్, చంద్రశేఖర్, దేవి, కో-ఆప్షన్ సుదీర్ నాయక్, శిరీష రాంచందర్, చిట్టి, సింహయ్య పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు మద్దతుగా కొనసాగుతున్న ప్రచారం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా గద్వాల మండలంలోని కొత్తపల్లి వీరాపురం గ్రామాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలుగా మార్చిందన్నారు. 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ శ్రామికులను వేధిస్తున్నదని విమర్శించారు. రద్దు చేసిన చట్టాలలో భవన నిర్మాణ కార్మికుల 1996 చట్టం వలస కార్మికుల చట్టం 1979 కూడా ఉన్నాయన్నారు .దేశవ్యాప్తంగా 25 లక్షల నిర్మాణరంగ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులన్నీ హరించకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు . సమ్మెలో సమ్మె ప్రచారంలో వెంకటన్న ,పాపన్న ,వెంకటేష్, బద్రి రామకృష్ణ, తిరుపతన్న తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అభ్యర్థులకు బయో మెట్రిక్ వెరిఫికేషన్ : ఎస్పీ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



జిల్లా నుండి కానిస్టేబుల్ గా వివిధ విభాగాలలో ఎంపిక అయిన 212 అభ్యర్థులకు ఈ నెల 5వ తేది సోమ వారం నుండి వైద్య పరీక్షలు మరియు బయో మెట్రిక్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.ఆయా తేదీలలో హాజరయ్యే అభ్యర్థులు సాయుధ దళ కార్యాలయంలోని ఉదయం 08:00 గంటలకు ఆర్.ఐ అడ్మిన్ కు రిపోర్ట్ చేయాలని తెలిపారు. వివిధ విభాగాలలో ఆయా తేదీలలో హాజరయ్యే అభ్యర్థుల రిజిస్ట్రేషన్ నంబర్ ల వారిగా 1186009 నుండి 1452228 (4)వరకు పై అభ్యర్థులు వారికి కేటాయించిన తేదీలలో తప్పనిసరిగా హాజరు కావాలని ఎస్పీ సూచించారు.

గ్రామాలల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో ప్రత్యేక అధికారుల బాధ్యతలు

నవతెలంగాణ -ఉండవల్లి



గ్రామాల్లోని పరిశుద్ధత తాగునీరు సమస్య లేకుండా ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు తీసుకొని పనిచేయాలని పిఆర్ అండ్ఆర్డి వీడియో కాన్ఫరెన్సో అధికారులకు సలహాలు చూసిన అందించారు. శనివారం మనపాడు తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బాధ్యతలను గుర్తించేశారు. అవసరమైతే గ్రామాల్లోని పరిశుద్ధ కాంపులు ఏర్పాటు చేసి శుభ్రంగా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఖర్చు చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఎక్కడ సమస్య లేకుండా అధికారులు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని మారుకోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమణరావు పంచాయతీ అధికారి అంజిరెడ్డి మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పది తరగతి ఉత్తీర్ణత శాతం పెంచాలి

- మండల విద్యాధికారి శివప్రసాద్

నవతెలంగాణ -ఉండవల్లి

ప్రభుత్వ పాఠశాలలోని పది తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత శాతం నూరు శాతం తీసుకురావాలని ఆయా పాఠశాలను ప్రధానోపాధ్యాయులకు సూచించారు.శనివారం కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులకు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.అదనపు తరగతులు ఏర్పాటు చేసుకొని రోజు వారీగా సబ్జెక్టుల మాదిరి విద్యాభివృద్ధి కి బోధనలు చేయాలని వారు సూచి ంచారు. అల్పాహారం ఉదయం వేశా అందించి పదో తరగతి విద్యా ర్థులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఉదయం సాయ ంత్రం వేళలో ప్రత్యేక బోధనాలతో ప్రైవేటు గీటుగా ఉత్తీర్ణత తీసుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలను ప్రధానో పాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ - అయిజ



భావి భారత ప్రధాని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో న్యాయ యాత్ర సందర్భంగాఅయిజ పట్టణంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావల్లి ఆచారి ఆధ్వర్యంలో తిక్క వీరేశ్వర స్వామి ప్రీమియర్ లీగ్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. .ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ,మాజీ శాసన సభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ తనయుడు దీపక్ ప్రజ్ఞ హాజరై రిబ్బన్ కటింగ్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించి క్రీడాజ్యోతిని వెలిగించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువతను ప్రోత్సాహపరచుటకు, మానసిక శారీరక ధృఢత్వానికి ఉపయోగపడే ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా ఇలాంటి టోర్నమెంటులను నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ యువతను ముందుకు నడిపిస్తుందని అన్నారు.నిర్వాహకుడు మాస్టర్ షేక్షావలి ఆచారి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ ఏర్పాటు ముఖ్యంగా ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసన సభ్యులైన డాక్టర్ సంపత్ కుమార్ ప్రోత్సాహంతో యువతకు ఇలాంటి అవకాశం కల్పించామని ముమ్ముందు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఐజా పట్టణాన్ని కాకుండా అలంపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి ఆర్డిఎస్ మాజీ చైర్మన్ సీత రామిరెడ్డి యువ నాయకుడు, బహుమతుల ప్రదాత మురారి సోమశేఖర్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ మధుసూదన్ బాబు, గద్వాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శంకర్, జానయ్య, కౌన్సిలర్ రానెమ్మ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు, అలంపూర్ తాలూకా అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు దితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

16న సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ



నవతెలంగాణ - అయిజ

16న సమ్మెను జయప్రదం చేయండని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి నరసింహ అన్నారు. హమాలీ భవనం ముందు ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని గోడపత్రిక విడుదల చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చినట్లు బిజెపి పార్టీ ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు కార్మిక వర్గం సమస్యలపై దృష్టి పెట్టకుండా ఈ దేశంలో ఉన్నటువంటి పెట్టుబడుదారులకు భూస్వాములకు దేశ సంపదను దోచి పెట్టేందుకు పరిపాలన సాగిస్తుందన్నారు.పౌర హక్కులకు భంగం వాటిలోతోందని మహిళల పైన దాడులు హత్యలు అత్యాచారాలు నానాటికి పెరిగిపోతున్నాయన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ,పెట్రోల్ ,డీజిల్ ,వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని తెలిపారు. ఫిబ్రవరి 16 సమ్మెను ఐజ మండలంలోని ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఈశ్వర్ కమిటీ సభ్యులు శంకర్ గౌడ్, ఏసేపు,రాముడు,మౌలాలి, మహేందర్,ఆంజనేయులు, రాజు,గోవిందు,పేతురు తదితరులు పాల్గొన్నారు

చదువు ఉంటే ఏదైనా సాధించుకోవచ్చు

- ఎంపీపీ విజయ్ కుమార్

నవతెలంగాణ -గట్టు

చదువు ఉంటే ఏదైనా సాధించుకోవచ్చని ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఆరగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల సమయంలో కంటే మేము పొలం పనులే ఎక్కువగా వెళ్తామని విద్యార్థులు పాపాయ్యారు పొలం పనుల వల్ల మా భవిష్యత్తు నాశనం అవుతుందని విద్యార్థులు తెలిపారన్నారు.ఎంపీపీ మాట్లాడుతూ. గట్టు మండలం విద్య పైన ప్రతి పాఠశాలను..భవిష్యత్ ప్రణాళికలు తయారు చేసుకోవడంలో పదవ తరగతి ఫలితం చాలా ముఖ్యమైనదన్నారు.అలాగే ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణతలో 10/10 జిపిఏ పాయింట్లు సాధించిన ప్రతి విద్యార్థికి 5016/- రూపాయలు బహుమానంగా ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు మధుసూదన్ గౌడ్, హెడ్ మాస్టర్ జహీర్ బేగ్ ,విక్రంసింహ చారి,ఉపాధ్యాయులు, చైర్మన్ కుమ్మరి నర్సింహులు,గ్రామ నాయకులు పటేల్ మధు సుధన్ రెడ్డి,గడ్డం బసన్న,జయన్న ,తిప్పన్న, కాకి నర్సప్ప, వీరేశ్ ,రఫీ,వినోద్, వీరేశ్ ,గ్రామ ప్రజలు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

కృష్ణా జలాల కోసం ఎంతవరకైనా వెళ్తాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- ధరూర్



గద్వాల నియోజకవర్గ ధరూర్ మండల పరిధిలోని రేవులపల్లి గ్రామ సమీపంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పై గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం కెఆర్ఎంబి కు అప్పగించినందుకు నిరసన తెలిపారు. గురువారం కృష్ణ బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రాజెక్టుల కింద ఉన్న అవుట్ లెట్స్ ని ఈ యన్ సి బోర్డుకు అప్పగించారనేది వాస్తవమా కాదా. బోర్డు సమావేశం మినిట్స్ డ్రాఫ్ట్ పరిశీలిస్తే ఈ యన్ సి అప్పగింతకు అంగీకరించారనేది అర్థమవుతుంది. దీంతోనే బోర్డు చైర్మన్ 15 అవుట్లెట్స్ నిర్వహణకు సిబ్బందిని, నిధులను అడిగారు. అవుట్ లెట్స్ అప్పగించకపోతే బోర్డు ఎందుకు సిబ్బందిని, నిధులను అడుగుతుంది. వరిని గుడ్డిగా నమ్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.తెలంగాణ ప్రాజెక్టులు అప్పగించలేదని కృష్ణ బోర్డుతో చెప్పించండి. గురువారం జరిగిన సమావేశంలో ఈ యన్ సి ఏకపక్షంగా ప్రాజెక్టుల కింద ఉన్న కాలువల అవుట్లెట్స్ ను నిర్వహణకు బోర్డుకు అప్పగిస్తామని స్పష్టంగా చెప్పారు. ప్రాజెక్టులు అంటే నీళ్ల, ఆనకట్ట ఒక్కటే కాదు. ఆయకట్టుకు సాగు నీరు ఇచ్చే కాలువలు, తాగునీటిని అందించే కాలువలు. ఈ అవుట్లెట్స్ ని బోర్డుకి అప్పగిస్తే తెలంగాణ కోరుకున్న నీళ్ల ఎక్కడి నుంచి వస్తాయి. కృష్ణా జలాల్లో 50% తెలంగాణకు పంపిణీ కానీ లేదు. రెండు రాష్ట్రాల ఇంజనీర్లు, బోర్డు ఇంజనీర్లు అవుట్లెట్స్ వద్ద ఉంటారని ప్రభుత్వం చెబుతోంది.గతంలో ఏ అధికారి లేనప్పుడే కృష్ణ నీళ్ల మనకు అందలేదు. శ్రీశైలం నుంచి రాయలసీమకు వందలాది టీఎంసీల నీటిని ఏపీ అక్రమంగా తరలిస్తున్నా కృష్ణ బోర్డు ఏనాడు అడ్డుకోలేదు.ఇప్పుడు ఔట్లెట్స్ తీసుకొని బోర్డు అడ్డుకుంటుందని అంటే ఎలా నమ్ముతాం. కేసీఆర్ నాయకత్వంలో భారాస ప్రభుత్వం పదేళ్లుగా బోర్డులను ప్రాజెక్టులను బోర్డుకు అప్పజెప్పకుండా విజయవంతంగా అడ్డుకుంది.అంతరాష్ట్ర నదీ జలాల చట్టం ప్రకారం తెలంగాణ ఏపీ ల మధ్య కృష్ణా జలాల పంపిణీకి సెక్షన్ 3 ప్రకారం కేంద్ర ప్రభుత్వం కృష్ణ ట్రిబ్యునల్ కు బాధ్యత అప్పగించింది. పంపిణీ అంశం ట్రిబ్యునల్ వద్ద తేలకముందే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల అవులెట్లను బోర్డుకు అప్పజెప్పడం అంటే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మోడీకి దాసోహం అయినట్లే కదా. పాలమూరు జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయ ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఐదు జిల్లాలకు స్థానికుడైన రేవంత్ రెడ్డి తీవ్ర అన్యాయం చేస్తున్నారనేది ప్రాజెక్టులు అప్పగింత ద్వారా తేటతెల్లమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ప్రధాన కాలువ విస్తరణ చేపట్టారు. దీన్ని ఏనాడు ఆ పార్టీ అడ్డుకోలేదు. ఇప్పుడు దర్జాగా ఏపీ ప్రభుత్వం రోజుకు 8 టీఎంసీల నీటిని పోతిరెడ్డిపాడు ద్వారా తరలించి ఏపీలోని రిజర్వాయర్లలో నిలువ చేసుకుంటుంది. తెలంగాణలో కృష్ణా జలాలు నిల్వకు కేసీఆర్ సర్కారు ఐదు భారీ జలాశయాల నిర్మాణం చేపడితే పాలమూరు రంగారెడ్డి కింద ఆ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు కేసుల మీద కేసులు వేశారు. కేంద్రం నుంచి అనుమతులు రాకుండా అడ్డుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు పాలమూరు ప్రాజెక్టుని పండబెట్టి కొత్తగా నారాయణపేట కొడంగల్ నిర్మాణాన్ని తెరపైకి తేవాలనేది రేవంత్ రెడ్డి కుట్ర.కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతలకు బారాస ఎంత మాత్రం అడ్డంకి కాదు. కానీ ఇప్పటికే ప్రతిపాదించిన పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల్లో ఆ ప్రాంతానికి కూడా కాలువ నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయి. ఈ టెండర్లను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసింది. కృష్ణా జలాలను బోర్డుకు దారా దత్తం చేసి ఏపీలో అధికారంలోకి రావాలనేది కాంగ్రెస్ కుట్రలో భాగమే. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ హక్కుల పరిరక్షణ విషయంలో భారాస రాష్ట్ర సమితి కార్యకర్తలు ప్రాణాలు ఒడ్డీ పోరాడుతారు.శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులపైకి వెళ్లి హక్కులను నిలదీసేందుకు కూడా మనకు అవకాశం లేకుండా కేంద్ర ప్రభుత్వ బలగాలను పెట్టారు. సాగర్ కుడివైపు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ఆక్రమించుకుంది. అటువైపు తెలంగాణ అధికారులనే పోనివ్వడం లేదు. మరి బోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే మరింత ఇష్టారాజ్యంగా మారదన్న గ్యారెంటీ ఏంటి. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదుఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారీతిన ఇచ్చిన హామీలను అమలు చేయలేక చతికల పడుతోంది. ప్రజలను హామీల నుంచి దృష్టి మళ్లించేందుకే కృష్ణా జలాల వివాదాలను సృష్టిస్తున్నట్లు అర్థమవుతుంది. ప్రజలు ఆలోచన చేయాలి ప్రధానంగా ఉమ్మడి మహతెలంగాణకు ప్రాణప్రదమైన కృష్ణా జలాల హక్కుల విషయమై ఇంత వివాదం జరుగుతుంటే మంత్రిఎక్కడ నిద్రపోతున్నారు. ఉత్తంకుమార్ రెడ్డికి,రేవంత్‌రెడ్డికి ఎంతసేపటికి రాజకీయాల మీద యావ తప్ప మరొకటి లేదు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లో నుంచి తొలగించాలని అబద్ధాల ప్రచారం తప్ప రాష్ట్ర ప్రయోజ నాలను కాపాడాలని ఎంత మాత్రం లేదు. ఇందుకేనా నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా సీట్లు ప్రజల అప్పగించింది. ప్రజలారా గమనించండి.కృష్ణాజిల్లాలో జవహర్ నెట్టెంపాడుకు 21 టిఎంసిల నికర జలాల కేటాయింపు ఉంది. రాజీవ్ బీమాకు 20 టీఎంసీలు, కోయిల్ సాగర్ కు 3.9 టీఎంసీల నికర జలాల కేటాయింపు ఉంది. గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ నికరజలాలకు కేటాయింపులు ఇవ్వగా... ఇప్పుడు రేవంత్ రెడ్డి నకిలీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నీటిని ఏపీకి ధారాదత్తం చేస్తోంది. కల్వకుర్తి ఎత్తిపోతలకు వరద జలాల్లో 40 టీఎంసీల కేటాయి ంపులు.. కూడా ఉన్నాయి. ఇప్పుడు శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను బోర్డుకు అప్పగిస్తే భవిష్యత్తులో కేటాయింపులు ఉన్న పాలమూరు ప్రాజెక్టులను కూడా అప్పగించరన్న గ్యారెంటీ ఏముందన్నారు. కృష్ణా జలాలను బోర్డుకు అప్పగిస్తే జోగులాంబ గద్వాల జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఎగువన ఉన్న కర్ణాటక, మహారాష్ట్రల నుండి దిగువన ఉన్న జురాలకు, నెట్టెంపాడు, తుమ్మిళ్ల లాంటి ప్రాజెక్టులు నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రాజశేఖర్ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, భగీరథ వంశీ, కురుమన్న, చంద్రరాములు, ఈశ్వర్, నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి పకడ్బందీగా కార్యాచరణ : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



రాబోయే వేసవికాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పకడ్బందీగా కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు.శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక అధికారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణ పై పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్ లు పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక అధికారిగా నియమించామని మంత్రి అన్నారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామం పై సంపూర్ణ బాధ్యత హక్కులు ఉంటాయని, ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రజలను యువతను మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామసభ నిర్వహించాలని, పారిశుద్ధ కార్మికులను సన్మానించాలని మంత్రి సూచించారు .ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు రోడ్లు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలందరిని భాగస్వామి చేస్తూ అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అన్నారు.మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో భక్తులు సైతం జాతరకు ప్లాస్టిక్ తీసుకు రాకుండా అవగాహన కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నిర్వహించే జాతరలో సైతం ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారులు తాగునీటి సరఫరా పై దృష్టి సారించాలన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమం కింద ప్రతి గ్రామానికి తాగునీరు బల్క్ సరఫరా జరుగు తుందన్నారు. గ్రామంలో అంతర్గత సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీకే అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రాగునీటి ఇబ్బం దులను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కోటి రూపాయలు నిధులు కేటాయించిందని మంత్రి అన్నారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని, అందు బాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్ధ వంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవ సరమైన పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లా డుతూ గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ వీధి నిర్వహణ విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నజిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ మాట్లాడుతూ జిల్లా లో త్రాగునీటి లీకేజీలపై సర్వే నిర్వహించి వాటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టామని కలెక్టర్ అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులకు గురి కాకుండా అవసరమైన అన్ని చర్యలు ప్రణాళిక ప్రణాళికా బద్ధంగా చేపడతామని, గ్రామాలలో తాగునీటి సరఫరా కాని వార్డులను గుర్తించి, అక్కడికి సైతం నీటి సరఫరా అయ్యే విధంగా అవసరమైన కార్యా చరణ అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రత్యేక అధికారుల ద్వారా గ్రామ పంచాయతీల పాలన నిర్వహిస్తామని వారికి నూతన పంచా యతీరాజ్ చట్టం పై అవగాహన కల్పిస్తామని అన్నారు.ప్రతి గ్రామానికి ఒక ప్రణాళిక రూపొం దించుకొని ప్రత్యేక పారిశుధ్య డ్రైవింగ్ విజయ వంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్అపూర్వ చౌహాన్,, జిల్లా పంచాయతీ అధికారి శ్యాం సుందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉమా దేవి, , జడ్పీ సీఈఓ కాంతమ్మ ,మిషన్ బగీరథ ఇంట్ర శ్రీధర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో “రాష్ట్ర స్థాయికి” ఎంపిక





నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్. మోహన్ రావు , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీపతి నాయుడు, రాష్ట్ర జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు .జితేందర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు .శ్రీనివాసులు హజరైయ్యారు. డాక్టర్. మోహన్ రావు చేత జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని రిలీజ్ చేసి వారు మాట్లాడుతూ ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అలాగే సమాజంలో సైన్స్ అభివృద్ధి చెందాలంటే సైన్స్ పురోగతి ఎంతో అవసరం అని విద్యార్థులు చిన్నప్పటి నుంచే సైన్స్ కు సంబంధించిన అంశాలు పరిశీలిస్తూ, అన్వేషిస్తూ నేర్చుకోవాలనితెలియజేశారు, జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినంద నీయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీపతి నాయుడు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక వారు నిర్వహించే వివిధ కార్యక్రమాలు గాని పోటీ పరీక్షలు గానీ విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయి అలాగే దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్ అండ్ టెక్నాలజీ పై ఆధారపడి ఉంటుందన్నారు. కాబట్టి విద్యా ర్థులు పాపులర్ సైన్సును తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.రాష్ట్ర జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు జితేందర్ మాట్లా డుతూ దేశం అభివృద్ధి చెందాలంటే మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర ఎంతో ముఖ్యమైనది అందుకు నేటి చిన్నారులే రేపటి శాస్త్రవేత్తలు కాబట్టి స్టీఫెన్ హాకింగ్ ప్రాముఖ్యతను తెలియజేసి అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఎదగాలని చెప్పారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎల్ల స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులతో సర్టిఫికెట్లు, మెమొ ంటోలు, మంచి సైన్సు పుస్తకాలతో బహు మతులు అందజేసి అందరికీ శుభాకాంక్షలు అభినం దనలు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల తెలుగు మీడియం నుంచి ఇంగ్లీష్ మీడియం అలాగే ప్రైవేట్ పాఠశాలల నుండి ఇంగ్లీష్ మీడియం రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయులు చంద్రబాబు, రాజు, నరసింహులు, రుషి రాజు, రాధిక, వీరేష్ ,మల్లేష్ ,శ్రీధర్,అయిలప్పా, అరవింద్, చిన్న మద్దిలేటి, శోభారాణి. విద్యార్థులు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలో సదరం సర్టిఫికెట్లు పొందని అర్హత గల దివ్యాంగులు ఫిబ్రవరి మార్చ్ 2004 రెండు సంవత్సరములకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యందు వారం వారం సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ నరేందర్ తెలిపారు.సదరం సర్టిఫికేట్ పొందని కొత్తవారు రెన్యువల్ చేసుకునేవారు దగ్గరలో గల మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుని మీకు సూచించిన తేదీలలో వనపర్తి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు సంబంధిత డాక్టర్ల చేత వికలత్వ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అర్హులైన వారు సదరం సర్టిఫికెట్లు పొందవచ్చునని వికలత్వ నిర్ధారణ కు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ మీసేవ రసీదు పాత సదరం సర్టిఫికెట్స్ పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకొని రావాలని తెలిపారు

క్రీడా స్థలం కోసం వినతి..

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలో క్రీడా స్థలం ఏర్పాటు చేయాలని తహశీల్దార్ రవికుమార్‌కు శనివారంగ్రామానికి చెందిన యువకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో,చంద్రశేఖర్,సతీష్,మురళి,శివ,నవీన్, మల్లేష్ , అంజి, ప్రశాంత్, బన్నీ, విజయ్ తదితరులు ఉన్నారు.

దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ - ఆత్మకూర్

గత నెల 23వ తేదీన ఆత్మకూరులోని అయ్యప్ప కాలనీ లోని బిలకంటి జనార్ధన్ గారి ఇంటికి తాళం వేసి ఉండగా ఇంట్లో దొంగతనానికి పాల్పడి లాకర్ లో ఉన్న 60 వేల రూపాయల నగదును దొంగిలించిన అంతరాష్ట్ర దొంగ అయినా షేక్ ఖాజాపీర్ , ఫక్రుద్దీన్ వయసు 36 సంవత్సరాలు , గ్రామం ధర్మవరం టౌన్, సత్యసాయి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ కి చెందిన వ్యక్తిని ఈరోజు ఆత్మకూరు బస్టాండ్ లో ఉదయం 11 గంటలకు అనుమానస్పదంగా తిరుగుతుండగా పట్టుకొని విచారించగా తాను గత నెలలో చేసిన దొంగతనం వివరాలు వెల్లడించడం జరిగింది. నిందితుని వద్దనుండి రూపాయలు రెండు వేలు స్వాధీనం పరచుకొని నిందితుని రిమాండ్ నిమిత్తం ఆత్మకూరులోని మొదటి తరగతి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గారి ముందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు నిందితునికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగింది. నిందితునిపై గతంలో అనంతపురం జిల్లాలో మరియు కొత్తకోట లో కూడా దొంగతనం కేసులు ఉన్నాయి. ఆత్మకూరు ఎస్ఐ వి. నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

10న బాల భవన్ లో పోటీలు

నవ తెలంగాణ వనపర్తి రూరల్

జిల్లాలో సైన్స్ డే 2004 పురస్కరించుకొని ఈనెల 10న బాల భవన్ నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోటీలు నిర్వహించబడును జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ టెక్నాలజీ మరియు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్, రీసెర్చ్ ఇనిస్టూట్ సంయుక్తంగా నిర్వహించే ఈ పోటీలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తేజస్వీందులాల్ పవర్ ఆదేశానుసారం నిర్వహించబడుతున్నాయని ప్రధాన అంశంగా సుస్థిరాభివృద్ధి కొరకు సైన్స్ వినియోగించుట అనే అంశం కింద వ్యర్థాలను తగ్గించడం, ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం తగ్గించడం, ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం, సుస్థిరాభివృద్ధి నిచ్చే ఆహారపు అలవాట్లు పాటించడం, ప్లాస్టిక్ వినియోగం వద్దు, నీటి పరిరక్షణ, శక్తినిచ్చే వనరులు కాపాడుట వంటి అంశంపై ఉంటుందన్నారు. బొమ్మల గీయడం ,పద్యాలు, పాటలు, వ్యక్తిత్వ పోటీలు, అంశాల మీద ప్రతిభ పోటీలు జరుగుతాయన్నారు. పోటీలకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని వారు తెలిపారు. మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్ ప్రత్యేక అధికారులు విద్యార్థులను ప్రోత్సహించి జిల్లాలో నిర్వహించే కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ , తృతీయ బహుమతులంటాయన్నారు. మొత్తం 12 మందికి ఈనెల 28న హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇతర వివరముల కొరకు జిల్లా సైన్స్ అధికారి ఎం శ్రీనివాసులు సెల్ నెంబర్ 9394574814 ను సంప్రదించాలని ఆయన కోరారు.

ఎస్సై లకు సన్మానం

నవతెలంగాణ - ధరూర్

కే.టి.దొడ్డి మండలం పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్సై గా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ఎస్సై.వెంకటేష్ కి, కే.టి.దొడ్డి మండలం పోలీసు స్టేషన్ కి నూతనంగా ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ శ్రీనివాస రావ్‌కి బిజెపి పార్టీ నాయకులు ఇద్దరికీ శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
5
ఆదివారం | ఫిబ్రవరి 04, 2024 | www.navatelangana.com



ప్రత్యేకాధికారి స్పెషల్ ఆఫీసర్ నరేందర్

నవ తెలంగాణ - మరికల్

మండలం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ సమావేశం ప్రత్యేకాధికారి నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి మరికల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో గ్రామ పంచాయతీకి ఎస్ఆర్ఈజీఎస్ నుండి 5 లక్షల రూపాయలు నిధులు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఐదు లక్షల రూపాయలు గ్రామంలో కొత్తగా సీసీ రోడ్లు వేయాలని గ్రామ సభ ద్వారా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో గ్రామస్తుల అందరి అభిప్రాయం మేరకు సీసీ రోడ్డు వేయుటకు గ్రామస్తుల అంగీకారం మేరకు సీసీ రోడ్డు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్తంగా సమ్మె

నవతెలంగాణ - మగనూర్



ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరుగు సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో మధ్యాహ్న భోజన కార్మికులు కూడా పాల్గొంటున్నారని మాగనూర మండల ఎంఈఓ ఆఫీసులో ఎంఐఎస్ మండల కో-ఆర్డినేటర్ నరేష్ వారికి సమ్మె నోటీసు అందజేశారు. సీఐటీయూ జిల్లా కో-కన్వీనర్ పుంజునూర్ ఆంజనేయులు, మధ్యహ్న బోజన పథకం కార్మికుల యూనియన్ మాగనూర్ కృష్ణ మండలాల మండల అధ్యక్షులు జి.ప్రమీల, లక్ష్మీ, దేవమ్మ, మహిమద, సమ్మె నోటీసు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు మూడు, నాలుగు నెలలవి అదేవిధంగా గుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అదేవిధంగా పెంచినటువంటి మూడు వేల వేతనం ఏరియర్స్‌తో సహా కలిపి వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. మధ్యాహ్నం భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కోడి గుడ్లను ప్రభుత్వమే సరఫర చేయాలన్నారు. కార్మికులకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను మండల కేంద్రాలలో మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. ఆరోజు పాఠశాలలో వంటబంధు ఉంటుందని తెలిపారు. సమ్మె నోటీసు అందజేసిన వారిలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు ఉమాదేవి రాధా చేగుంట మల్లమ్మ బాబు మహదేవమ్మ తదితరులు ఉన్నారు.

నేడు గురుకుల అర్హత పరీక్ష

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రవేశానికి సీఓఈ ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మరికల్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.అనురాధ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆదివారం అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరికల్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల సెంటర్‌లో 600మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంట వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఈ పరీక్షకు ఆన్‌లైన్‌లో హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, వచ్చే సమయంలో విద్యార్థులు రైటింగ్ ప్యాడ్ బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఆధార్ కార్డు, హాల్ టికెట్, ఒక వాటర్ బాటిల్ వెంబడి తెచ్చుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షకు తప్పకుండా హాజరుకావాలని ప్రిన్సిపాల్ విద్యార్థులను కోరారు.

కేటి దొడ్డిలో గావ్ ప్రవస్



నవతెలంగాణ- ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటి దొడ్డి మండలంలో శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండలం ఇంచార్జీ బల్గెర శివారెడ్డిగా హాజరై కేంద్ర ప్రభుత్వం బీజేపీ ప్రజల కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామానికి ప్రతి ఇంటి ఇంటికి వెళ్ళి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు దాస్, మండలం అధ్యక్షుడు హన్మిరెడ్డి, బీజేపీ జిల్లా బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ నెంబర్ నందిన్నె నాగేష్, ఓబీసీ మోర్చ మండలం అధ్యక్షుడు ఆర్.కె.రాములు, మండలం యువ మోర్చ అధ్యక్షుడు విజయ్ గౌడ్, ఉపాధ్యక్షులు డి.ఆశోక్, వీరేష్, కిసాన్ మోర్చ మండలం అధ్యక్షుడు శ్రీపాద రెడ్డి, ఎస్సీ మోర్చ మండలం అధ్యక్షుడు ముని, బీజేపీ నాయకులు జయసింహ, దేవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.



చెకుముకి పోటీలో మాచర్ల విద్యార్థులు ప్రతిభ

నవతెలంగాణ-గట్టు

జిల్లా స్థాయి పోటీ ఎంఎల్‌డీ కళాశాల శనివారం గద్వాల్ నందు ఈ ఎగ్జామ్‌లో మండల స్థాయిలో ఎంపిక కాబడిన అన్ని పాఠశాలలు విద్యార్థులు పాల్గొన్నాయి. ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ మాచర్ల విద్యార్థులు పదవ తరగతి విద్యార్థి ధరణి 9వ తరగతి విద్యార్థి ఇంద్రజ ఎన్నో తరగతి ఉమా జోగులాంబ గద్వాల్ జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించారు. వీరు ఫిబ్రవరీ 9న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు హజరు అవుతారు తెలియజేశారు. వారికి రాష్ట్ర జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు జితేందర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీనివాసులు, జోగులాంబ జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎల్లస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి వారి చేతుల మీదుగా సర్టిఫికెట్ పంపిణీ చేశారు. ఈ విషయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిములు, ఉపాధ్యాయ బృందం,

సూర్య ప్రకాశ్ రెడ్డికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-ఊట్కూర్



సర్పంచ్ పదవి కాలం పూర్తి కావడంతో మండల కేంద్రమైన ఉట్కూర్ సర్పంచ్‌గా పని చేసిన సూర్య ప్రకాష్‌రెడ్డిని గ్రామస్తులు ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఐదేళ్ల పాటు సూర్య ప్రకాశ్ రెడ్డి సర్పంచ్‌గా గ్రామానికి చేసిన అభివృద్ధి పనులు చేసిన సేవలపై గ్రామ నాయకులు, పెద్దలు హర్ష వ్యక్తం చేశారు. అలాగే గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రమేష్ కుమార్‌కు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రెహమాన్, స్థానిక నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, డాక్టర్ సుభాష్, దత్తు తోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

శిక్ష పడుతుందనే భయం నేరస్థులకు కలగాలి : ఎస్పీ



నవతెలంగాణ-నారాయణపేట టౌన్

నేరస్థులలో శిక్ష పడుతుందనే భయం కలగాలని, ఆయా కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. కోర్టులో చార్జి షీట్ వేసిన ప్రతి కంటెస్టెడ్ కేసులో శిక్షల శాతం పెంచేందుకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు, ఎస్ఐ, సీఐలు న్యాయ అధికారులతో కలిసి సమన్వయంతో కృషి చేయాలన్నారు. నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయం కలగాలని, ఆయా కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. కేసులు నమోదు అయి కోర్టులో చార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు తీసుకోవాలసిన జాగ్రతలపై ఎస్పీ యోగేష్ గౌతమ్, పీపీలు, జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మగనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పొక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, 15 వేల రూపాయలు జరిమాన విధిస్తూ జిల్లా జడ్జ్ తీర్పు ఇవ్వగా కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన అధికారులను, అందుకు సహకరించిన అధికారులు మక్తల్ సిఐ రామ్‌లాల్, మగనూర్ ఎస్ఐ మల్లేష్‌లకు, పీపీ ఆకుల బాలప్ప, అదనపు పీపీ మురళి కృష్ణ, కోర్టు లైజానింగ్ అధికారి బాలకృష్ణ, కోర్టు డ్యూటీ ఆఫీసర్, రవీందర్ నాయక్‌లను ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రం, క్యాష్ రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైయిన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షుల వాంగ్మూలాలు లేదా సాంకేతిక, వైద్య అధారాలను సేకరించి వాటి సరైన పద్ధతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్థులకు కోర్టులో శిక్షు విధించడం జరుగుతుందన్నారు. తద్వారా నేరస్థుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలని, రానున్న రోజుల్లో నేరస్థుల నేరాలను నిరూపణ శాతాన్ని పెంపొందించాలని ముఖ్యంగా నేరస్థులకు శిక్ష పడటం ద్వారా భాధితలకు పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుందని ఎస్పీ అన్నారు. నేరానికి పాల్పడిన నేరస్థుడికి కనీసం ఆరునెల నుండి ఒక సంవత్సరంలోపైన శిక్షపడటం ద్వారా నేరస్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని అందరు సంబంధిత నేరం గురించి మర్చిపోక ముందే నేరస్థుడికి శిక్షను విధించడం ద్వారా నేరస్థులకు నేరాలు చేయాలంటే బయపడుతారని అన్నారు. అందుకు కోర్టు డ్యూటీ అధికారులు తగు జాగ్రతలు తీసుకోవాలని, కాంటెస్టెడ్ కేసులలో నిందితులు బాధితులను భయపెట్టడం, ప్రలోబాలకు, వత్తిడికి మరియు ఇబ్బందులకు గురి చేయడం వంటివి జరిగే అవకాశం ఉంటుందని, అందుకు కోర్టు డ్యూటీ అధికారులు బాధితులతో మాట్లాడాలని, అలాంటి పరిస్థితి ఉంటే వెంటనే ఎస్‌హెచ్ఓలకు గాని, పై అధికారులకు గాని తెలియజేయాలని సూచించారు. సాక్షుల వివరాలు నిందితులకు షేర్ చేయకుండ జాగ్రత్తపడాలని, ఏదైనా కేసు ట్రయల్స్‌కు వచ్చినప్పుడు సాక్షులకు పార్ట్-2 స్టేట్‌మెంట్ చదివి వినిపించాలని సూచించారు. ఏదైనా కేసు నమోదు అయినప్పుడు ఇన్వెస్టిగేషన్ అధికారులు పార్ట్-2 స్టేట్‌మెంట్ రాసే క్రమంలో మ్యాటర్ సాగదీయకుండా కావాల్సిన పాయింట్స్ వచ్చే విధంగా సాక్షుల మాండలిక భాషలోనే రాసేటట్లు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. కేసు నమోదు అయిన మరుసటి రోజే సీజర్ ప్రాపర్టీనీ కోర్టులో ప్రొడ్యూస్ చేసేటట్లు చూసుకోవాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరు ప్రాపర్టీ రిజిష్టర్‌ను మెయింటైన్ చేయాలనీ ఆదేశించారు. కోర్ట్ కేసు విచారణలో నిందితుల హాజరైన వివరాలు నమోదు చేయాలన్నారు. కేసులలో సాక్షులను ప్రవేశపెట్టేటప్పుడు వారికి పూర్తిగా వివరించాలని, ఎప్పటికప్పుడు సీసీ నెంబర్‌లను పొందేటట్లు చూసుకోవాలని, సాక్షులు, ముద్దాయిలు కోర్ట్‌కు హాజరయ్యేలా చూసుకోవాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. కాంటెస్టెడ్ కేసుల ప్రతి దశను ఎప్పటికప్పుడు ఎస్ఐలకు, ఇన్స్‌పెక్టర్‌లకు తెలియజేయాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారులు, లైసనింగ్ అధికారులు, ఎస్‌హెచ్ఓలు సమిష్టిగా పని శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారులు బాగా పని చేస్తే అవార్డులు రివార్డులు వస్తాయని, విధులు సక్రమంగా నిర్వర్తించకపోతే మెమోలు కూడా వస్తాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ బాగా పనిచేసి జిల్లాకు, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో పీపీ ఆకుల బాలప్ప, అదనపు పీపీలు సురేష్, మురళి కృష్ణ, డీఎస్పీలు కే.సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీఐలు రవిబాబు, రాజేందర్, చంద్రశేఖర్, జనార్ధన్, ఎస్ఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.



క్యాన్సర్ దినోత్సవం పై న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-నారాయణపేట టౌన్



జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాలకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ దినోత్సవంపై జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి జి.శ్రీనివాస్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతీయేట ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. మన దేశంలో క్యాన్సర్ బారిన పడుతున్న వారిసంఖ్య ఏటా పెరుగుతూ వస్తోంది. చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ముఖ్యంగా ఏడు రకాల క్యాన్సర్లతో ఎక్కువగా బాధపడుతున్నారని తెలిపారు. ఊపిరితిత్తులు, బ్రెస్ట్, నోటి, గర్భాశయ, కడుపు, అన్నవాహిక, లివర్ క్యాన్సర్లతో బాధపడుతున్నారు. స్మోకింగ్ వల్ల ఊపిరితిత్తులు, నోరు, గొంతు, ప్యాంక్రియాస్, మూత్రాశయం, గర్భాశయం, మూత్రపిండాల క్యాన్సర్‌తో సహా వివిధ రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. క్యాన్సర్ లో చాలా రకాలు ఉన్నాయన్నారు. మగవారిలో ఎక్కువగా ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, కొలొరెక్టల్, కడుపు, లివర్ క్యాన్సర్లు ఎక్కువగా వస్తాయన్నారు. మహిళలలో బ్రెస్ట్, కొలొరెక్టల్, ఊపిరితిత్తులు, గర్భాశయ, థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడే ప్రతి ఒక్కరికి వివిధ లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యమని, మన డైట్‌లో మొక్కల అధారిత ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. బ్రకలీ, చిక్కుళ్ళు, బీన్స్, క్యారెట్, గ్రీన్ టీ, వెల్లుల్లి, అల్లం, పసుపు, మిరియాలు, సాల్మన్, దానిమ్మ, నారింజ వంటి ఆహార పదార్థాలు వీటికి క్యాన్సర్ ముప్పును తగ్గించే సామర్థ్యం ఉందని న్యాయమూర్తి ప్రజలకు తెలిపారు. అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ కే. లక్ష్మిపతి గౌడ్, దత్తాత్రేయ, నాగేశ్వరి, డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసర్ సౌభాగ్య లక్ష్మి, హాస్పిటల్ సూపరింటేడెంట్ రంజిత్ కుమార్ ఆసుపత్రి సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి

నవతెలంగాణ - ఊట్కూర్



ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి చేసుకుందామని ప్రత్యేక అధికారి గణేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనం దగ్గర గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యేక అధికారి గణేష్ రెడ్డి పంచాయత్ కార్యదర్శి శివలీల మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో సూచనలతో గ్రామంలో అభివృద్ధి పనులను చర్చించి గ్రామసభలో ఆమోదం చేసి పనులు చేయటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామసభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని కొన్ని విధుల్లో వీధిలైట్లు వెలగడం లేదని పేర్కొన్నారు. ఏడవ వార్డులో మంచినీటి సమస్య ఏర్పడిందని గత కొన్ని నెలల నుండి ఉప్పునీరు మాదిరిగా సరఫరా అవుతున్నాయని, మంచినీళ్ల సరఫరా చేయాలని పేర్కొన్నారు. వీటిగాను పంచాయతీ కార్యదర్శి శివలీల స్పందించి మాట్లాడుతూ మిషన్ భగీరథ వారి దగ్గర మాట్లాడి మంచినీరు సరఫరా అయ్యే విధంగా చూడడం, వీధిలైట్ల సంస్థను పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎస్ఆర్జీఎస్ పథకం కింద సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.5లక్షల రూపాయలు మంజూరైనట్లు, వీటికి గాను స్మశాన వాటిక వెళ్లే దారికి లేదా మూడో వార్డులో సీసీ రోడ్డు వేస్తే ఎలా ఉంటుందని, దానిపై తదితర అంశాలపై గ్రామస్తుల సమక్షంలో చర్చ జరిగిందన్నారు. రాబోయే వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవి ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు మహమ్మద్ హుస్సేన్, ప్రశాంత్, ఎస్.ఎం.షకీల్, షఫీ, రామకృష్ణతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో : మండల కేంద్రమైన ఊట్కూర్‌లో గ్రామపంచాయతీ భవనం ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సూర్య ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రహమాన్, పంచాయత్ కార్యదర్శి సుమ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు ఇస్మాయిల్, జమీర్ అలి, మోహన్ రెడ్డి, డాక్టర్ సుభాష్, శేఖర్ రెడ్డి, హోటల్ ఖలీక్, దత్తు, సమీ, అంగాన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు ఘన సన్మానం





నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని ఓబ్లాపూర్ గ్రామానికి ప్రత్యేక అధికారిగా నియమితులైన సంతోషి గ్రామానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి శైలజ, గ్రామస్తులు వెంకటప్ప, భాస్కర్ రెడ్డి, బాలప్ప, రాఘవేంద్ర గౌడ్, ఎల్లప్ప, శేఖర్ రెడ్డి, తిమ్మయ్య, గోపాల్ గౌడ్, హనుమంతు, పాల్గొన్నారు.

క్రిష్ణా : గ్రామ పంచాయతీలలో సర్పంచుల పదవి గడువు ముగిసిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలలో ప్రత్యేక అధికారుల వ్యవస్థ శుక్రవారం నుండి అమలు కావడంతో శనివారం కున్సి గ్రామంలో ప్రత్యేక అధికారిగా డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గ్రామస్తులు ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ శంకరమ్మ ఆంజనేయులు గౌడ్, వార్డు సభ్యులు అశోక్ గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ కార్యదర్శి, వార్డ్ మెంబర్‌లు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలో సర్పంచుల పదవి ముగిసిపోవడంతో గ్రామస్తులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు శనివారం అలంపల్లి గ్రామ పంచాయతీ కార్యవర్గానికి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఐదు సంవత్సరాలు గ్రామానికి సేవలందించిన గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, కార్యదర్శులను గ్రామ కాంగ్రెస్ నాయకులు వీడ్కోలు పలుకుతూ పూలమాల శాలువలతో కప్పి సన్మానించారు.

మరికల్ : మండల కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం ఫిబ్రవరి 1న పూర్తి కావడంతో మాధవరం రోడ్డుకు గల ఆంజనేయస్వామి దేవాలయంలో దేవాలయ కార్యనిర్వాకులు వర్క్యారి నారాయణ ఆధ్వర్యంలో మరికల్ సర్పంచి కస్పే గోవర్ధన్, ఉప సర్పంచి సీమ శివకుమార్, వార్డు సభ్యులు రాము, గొల్ల విజయ్, రామకృష్ణారెడ్డి, కుర్వ నాగరాజు, కుర్వ కొండప్ప, వర్క్యారి నాగరాజు, శారద, లక్ష్మి, అలివేలలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వాహకులు వర్క్యారు నారాయణ మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్, వార్డు సభ్యులు ఐదు సంవత్సరాలు పదవి పూర్తి చేసుకున్న సందర్భంగా, తమ పదవీకాలంలో గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించి గ్రామ అభివృద్ధికి కృషి చేసినందుకు చిరు కానుకగా సన్మానం చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



సమ్మెకు మద్దతుగా ప్రచారం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా గద్వాల మండలంలోని కొత్తపల్లి వీరాపురం గ్రామాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలుగా మార్చిందని 12గంటల పని విధానాన్ని అమలు చేస్తూ శ్రామికులను వేధిస్తున్నదని విమర్శించారు. రద్దు చేసిన చట్టాలలో భవన నిర్మాణ కార్మికుల 1996 చట్టం వలస కార్మికుల చట్టం 1979 కూడా ఉన్నాయన్నారు దేశవ్యాప్తంగా 25 లక్షల నిర్మాణరంగ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులన్నీ హరించకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నో ప్రగల్బాలు పలికి తీరా అధికారంలోకి వచ్చిన తరవాత ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో సమ్మె ప్రచారంలో వెంకటన్న, పాపన్న, వెంకటేష్, బద్రి, రామకృష్ణ, తిరుపతన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ - అయిజ

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ మునిసిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరమ్ ఆదేశాల మేరకు టీఎన్‌జీఓ (తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్) మున్సిపల్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశాన్ని శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్‌జీఓ యూనియన్ జిల్లా అధ్య క్షులు నాగార్జున గౌడ్ మాట్లాడుతూ టీఎన్‌జీఓ యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ విషయమై యూనియన్ సభ్యులు అందరూ కలిసి చర్చించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు రాజేష్ కుమార్, సెక్రటరీ ఎండీ.సలాం, మున్సిపల్ టీఎన్‌జీఓ స్టేట్ జాయింట్ సెక్రటరీ ఎల్లారెడ్డి, గద్వాల్ మున్సిపల్ ఆర్ఓ రాములు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారంగా వడ్డించాలి



నవతెలంగాణ-గట్టు

మండల పరిధిలోని ఆరగిద్ద గ్రామంలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని ఎంపీపీ విజయ్ కుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన వంట ఏజెన్సీ తో మాట్లాడుతాం ప్రతిరోజు మెనూ ప్రకారంగా విద్యార్థులకు వడ్డించాలని ఆయన అన్నారు. అంతే అంతేకాకుండా ఇక్కడ ఉన్న ప్రతి విద్యార్థి కూడా పేద విద్యార్థి కనుకనే వారికి మంచి భోజనం పెట్టవలసిన బాధ్యత మీపైనే ఉంటుందని వంటలకు తెలియజేశారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు మధుసూధన్ రెడ్డి, మాజీ సింగల్ చైర్మన్ అంగడి బసవరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.